Regd. No. H/NL 18

ఏడ్పతిక 50 పైసలు

శుక్రవారం 8-7-1977

రమేష్ బుక్ సెంటరు
కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎదురుగా
16/118 ట్రంకురోడ్డు - నెల్లూరు
ఇచ్చట కాలేజి, హైస్కూలు టెక్స్టుబుక్స్, గైడ్సు అమ్మబడును.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 26

PIONEERS IN TELEVISION SERVICING
Dealers: Bharat, Televista & Crown TVS
Contact: Ph: 935
A. B. Television
(Opp. Dt Court)
A-9. Arabindo Nagar
NELLORE-3.

సంజీవరెడ్డి బెట్టుగా రాష్ట్రపతి అవుతున్నాడు!

ఆనాడు జరిగిన తప్పుకు ఈనాటి పరిహారం!



ప్రాపులారిటీ పదవిసంపాదించుకోవడం ఒకటి; హుందాగా, బెట్టుగా, నిర్లిప్తంగా పదవి పదవిని తనంతగా రప్పించుకోవడం ఇంకొకటి. శ్రీ నీలం సంజీవరెడ్డి రెండవకోవకు చెందిన నాయకుడు. ఆయనకు పదవి లేదుకాదు; కాని కాలం దెప్పరింది, లోట్లు సి. లొల్లగార్పి. ఆరాటపడి తహతహలాడి, దిగజారి పదవిని రావడం ఆయనకు మొదటినుండి చేతగానిదనేమో నని పిస్తుంది. అంతేకాదు; మామూలుగా, సామాన్యపరిస్థితుల్లో, సాదాగా పదవి నదిష్టించదంలోకూడా సంజీవరెడ్డిగారి రాజకీయ జీవితంలో ఏదేమో ననిపిస్తుంది. 1951 లో ఏపిసిసి అధ్యక్షత మొదలు, ఇప్పుడు రాష్ట్రపతిత్వం వరకు ఆయన అభ్యర్థిత్వము, ఎన్నిక అసాధారణంగా, విశిష్టంగా వుంటున్న దనే చెప్పాలి!

1969లో రాష్ట్రపతి అవుతాడనుకున్న పుడు కాలేకపోయాడు సంజీవరెడ్డి; ఇప్పుడు రంగంనుండి నిష్క్రమిం చి, అభ్యర్థిగాదను కున్న సమయంలో ఐక్య అభ్యర్థిగా ఎన్నికవుతున్నారు. అదృష్టము, యోగము వుంటే, పదవి ఎట్లావెంటబడుతుందో దీని వల్లనే తెలుస్తుంది. 1969లో సంజీవరెడ్డి ఓడిపోవలసినవాడుకాదు; ఇందిరాగాంధి స్వార్థకోరుడైనా విజయం పొందవలసిన వాడు కాని రాష్ట్రపతి ఎన్నికలో కొన్ని వున్నత ప్రమాణాలను పాటించాలనే ధ్యేయంతో, ప్రచారం చేసుకోకుండా, ఢిల్లీలో కూర్చొనేసరికి రావలసిన ఓట్లు కూడా రాకుండాపోయాయి. ఒకవైపు ప్రత్యర్థి శ్రీ గిరి దేశమంతా తిరుగుతున్నాడు; ఇందిరాగాంధి తన పలుకుబడి

మా పరిశీలకుడు

నంతా ప్రయోగిస్తున్నది; సంజీవరెడ్డి మాత్రం కూర్చొన చోటునుండి కదలకుండా వుండిపోయారు. ఆఖరుకు తనరాష్ట్రమైన ఆంధ్రకుకూడా రాలేదు. హైదరాబాదువచ్చి బ్రహ్మానందరెడ్డిగారితో మాట్లాడి, శాసనసభ్యులందరిని కలసుకొనివుంటే, అనాడు సంజీవరెడ్డి గెల్చివుండేవాడు. కాని పదవికంటే, అభిమానం ఎక్కువనుకున్నాడు సంజీవరెడ్డి. అభ్యర్థికే అంత బెట్టువుంటే, మనంమాత్రం తక్కువా అనుకున్నారు. ఆంధ్ర ఓటర్లు. ఫలితం ఓటమి! ఎన్నిక ఫలితం విషయంలోకూడా సంజీవరెడ్డి ఎంత నిర్లిప్తంగా వుండినాడంటే లెక్కింపు రోజు రాత్రిఫలితంకోసం అర్ధరాత్రిలోకూడా ప్రతి వారు రేడియోలముందు వుంటే, ఆయన మాత్రం గురకపెట్టి నిద్రపోతు డినాడట; అయ్యా, నువ్వు దాలా ర్కువతేడాతో ఓడి పోయావు అని లేపిచెప్తే తెలుసుకున్నాడట! సంజీవరెడ్డిని అటువంటి నిర్లక్ష్యస్వభావం.

1969 లో బెట్టుతో పోగొట్టుకున్న పదవిని, 1977లో ఆ బెట్టుతోనే పొందు తున్నాడు సంజీవరెడ్డి. ఈసారి ఆయనే అభ్యర్థి అనుకున్నారు. కాని మధ్యలో ప్రధాని మొర్జీ వేరే ఆలోచనలరిగింది.

— తరువాత 7 వ పేజీలో

నెల్లూరుజిల్లా గౌడ సంక్షేమసంఘ అధ్వర్యాన

గౌడ హాస్టలు సహాయార్థం

నెల్లూరు డి. కె. ప్రభుత్వ మహిళా కళాశాల ఆవరణలో

17-7-77 తేది ఆదివారం సాయంత్రం 6 గంటలకు

ప్రఖ్యాత వర్ధమాన సినీతార - నర్తకి

కుమారి జయమాలిని

నృత్య ప్రదర్శనము

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ, చక్కెర పరిశ్రమశాఖలమంత్రి

శ్రీ కె. బి. నరసప్పగారు

ప్రధాన అతిథిగా విచ్చేయుదురు

రేట్లు: రూ 100, 50, 25, 10 లు.

కార్యక్రమానికి విచ్చేసి తమవంతు సహాయాన్ని అందించండి

— నిర్వహణ సంఘము.


మా అడ్రసు మార్పును

మా ఖాతాదారులు, శ్రేయోభిలాషులు అభిమానులు గమనించ ప్రార్థన.

"టెక్స్‌మో"

మోటార్లు, పంపులు, మోనో బ్లాకులకు

ఫోన్: 1695



నెల్లూరుజిల్లాకు డిస్ట్రిబ్యూటర్లమైన మేము నెల్లూరు పెంగళరావు మున్సిపల్ బిల్డింగ్సు నుండి బృందావనం లోని సిండికేట్ బ్యాంక్ సమీపమునకు మారినాము.

ఇకనుంచి వ్యాపార లావాదేవీలు పై అడ్రసుకే జరుపప్రార్థన

జయలక్ష్మి ట్రేడర్స్

ఇల్లు లేక స్థలము కావలెను

నెల్లూరు మాగుంట లే అవుట్ మంచి లొకాలిటీలో ఖాళీ స్థలముగాని, పూర్తిగా వసతిగల్గిన లేక గృహము కొనుగోలు చేయ యిల్లుగాని కావలెను.

యం. రమణయ్య,
C/o Sk. బార్ బాషా
ప్రైవేటు ఎంప్లాయర్స్
స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు-2.

అవనిగడ్డ డి. ము. కోర్టులో
O S, 54. 60 E.P 164/72
శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవస్థానం, అవనిగడ్డ —డి. హో
వర్సెస్ వైరాగి వజ్రైరా —జె. డి. ఆ.

కృష్ణాజిల్లా అవనిగడ్డ సబ్ డివిజను వారి తాలూకా అవనిగడ్డ గ్రామములో యున్న యీ క్రింది జె. డి. ఆస్తులకు వసూలు పత్రాలు చేయబడిన స్థిరాస్తులు యీ కోర్టులో 22-8-77 తేది ఉదయం 10-30 గంటలలోగాయును వేలం వేయబడును. స్థిరాస్తి వివరం: (1) ఆర్. యస్. నెం. 458/5 యు 1-28 పూరా నెం. హె. 0.558 వాటి కిమ్మతు రూ. 8000 లు, మొత్తం కిమ్మతు రూ. 12500 లు. (2) ఆర్. ఎస్. నెం. 417/9 యు 1-52 పూరా నెంబరు హె. 0.2 0 వాటికిమ్మతు రూ. 1500 లు మొత్తం కిమ్మతు రూ: 5200 లు (3) ఆర్. యస్. నెం. 417/10 యు 0.56 పూరా నెం. హె. 0.226 వాటికిమ్మతు రూ. 1500 మొత్తం కిమ్మతు రూ. 5600 ఆ. సి. వాటిలా అన్యాక్రాంతములు లేవు

—బోగాది వెంకట్రామయ్య, వాదికి ప్లీడరు

చెల్లవు

చిన్నచెరుకూరు గ్రామ కాపురస్తుడు గంథం బాలస్వామి కుమారుడు వెంకటేశ్వర్లు అందుమూలముగా యావన్మంది తెలియజేయునదేమనగా నేను, మా అన్న పోలయ్య, మా తండ్రి బాలస్వామి ఉమ్మడి కుటుంబముగా ఉన్నాము. మా అక్క చెల్లెండ్ర వివాహమై చాలా సంవత్సరముల పూర్వమే అత్తవారిండ్లకు పోయినారు. మా అన్నకు నాకు వివాహమైనది. చిన్నచెరుకూరు గ్రామంలో మాకు యిల్లు, యు 1-47 మాగాణి భూమి యున్నది. ఇది గాక నరసారావుపేట తాలూకా చిలకలూరిపేటలో మరి యు 2-0 మాగాణిభూమి యున్నది. ఇవన్నియు మా పిత్రార్జితమైనవి. చిన్నచెరుకూరు భూమి పిత్రార్జితమైన ఆస్తి అమ్మబోనది. కాన ఇల్లు పైన వమాదయిన భూములు మా కాయి... ఉన్నవి. మేము ఎవ్వరికి ఎటువంటి ...ము:

ఇప్పుడు మా తండ్రి దుర్బుద్ధితో మా అన్నదమ్ములకు ఆస్తిరక్కుండ చేయవలెనని సదరు మాగాణిభూమిని అమ్మివేయవలెనని ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. మాకు హక్కు గలిగిన మాగాణిభూములను ఎవరైనను కొనినను, స్వాధీన అస్వాధీన తనఖాలు పెట్టుకొనినను అవి చెల్లనేరవు. వాటికి మేము బాధ్యులముకాము. అట్లు చేసిన కష్టనష్టములకు కొనిన లేక తనఖాలు పెట్టుకొనినవారే బాధ్యులగుదురు. అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

గంధం వెంకటేశ్వర్లు
చిన్నచెరుకూరు.

జనతా గందరగోళపు రాజకీయాల నుండి లాభపడగలవారెవరు?

రాష్ట్రపతి అభ్యర్థి విషయమై అనుకున్నంత అనక్తి సంచలనం ఢిల్లీలో కల్పించలేదు. దీనికి కారణాలు మూడు: ఒకటి—జనతాపార్టీకి ఇటీవల రాష్ట్ర ఎన్నికలలో అధిక్యతలభి చిన తర్వాత కాంగ్రెస్ వారిని ప్రాధేయపడవలసిన అవసరం లేకుండా పోయింది. రెండు—ప్రధాని మొరార్జీ ఈ సమస్యకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వటంలేదు. మూడు—ఈ సమస్యను లేవనెత్తితే జనతాలోని అంతర్గత ఐక్యత ప్రమాదకరంగా పరిణమిస్తాయోనన్న భయంతో అందరూ నిశ్శబ్దంగా వుండి పోయారేమోననిపిస్తుంది.

కాంగ్రెస్‌వారు మాత్రం అభ్యర్థి ఎవరైనా తమవారు కాదనే అభిప్రాయంతో బాటు, ఈ సమస్య మూలంగా జనతాలో కలతలు పుట్టిన పైతే సంతోషించవచ్చునన్న ధోరణిలో వుండిపోయారనిపిస్తుంది. కాని, సంజీవరెడ్డిగారిని రాష్ట్రపతిగావ పి, ఆంధ్రప్రదేశ్ జనతాకు గ్రామస్థాయి కర్తవ్యం లేకుండానే, కాంగ్రెస్ అధిక్యతను కాపాడాలనేభావం బ్రహ్మానందరెడ్డి గారిలో వుండడం సహజం. అందువల్లనే జనతావారిలో కంటే కాంగ్రెస్‌వారిలో సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వంపట్ల ఎక్కువ సుముఖత ద్యోతకమవుతుంది. బహుశా కాంగ్రెస్ సభ్యులు ఎక్కువమంది దక్షిణాదివారు కావడం, దక్షిణాదిన యింతకంటే బలమైన అభ్యర్థి కనబడకపోవడం సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వ పట్ల కాంగ్రెస్‌వారి సుముఖతకు కారణం కావచ్చు.

ఉత్తరాదిన, అంటే జనతా పార్టీలో మాత్రం సంజీవరెడ్డిగారి అభ్యర్థిత్వంపట్ల పెద్ద ఉత్సాహము ప్రోత్సాహము కనపడలేదు. సంజీవరెడ్డి వ్యవసాయ కుటుంబీకుడు గాబట్టి, బహుశా ఆయనకు చరణ్‌సింగు మద్దతు వుంటుందని భావించినా, చరణ్ సింగ్ తన స్వంత రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని అట్లాటి ప్రచారం సాగుటకు ప్రోత్సాహం ఇవ్వకపోవచ్చునని. ఆయన అంతరంగిక ఉద్దేశాలు పసికట్టడం బ్రహ్మదేవుడికికూడా సాధ్యం కాదంటారు. రాష్ట్రపతి ఎన్నికలో ఆయనకు ప్రత్యేక ఆసక్తి వుండైనాఉంటే, మొరార్జీ అనంతరం ప్రధాని కావాలన్న తపన వుండవచ్చు. ఆ ఉద్దేశ్యంతోనే ఉత్తరాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎంపికలో జనసంఘంవారితో చేతులు కలపడమేకాకుండా, చరణ్‌సింగ్ వారిని సంతృప్తిపరచడానికూడా అంటారు. సీవారు... పోస్తే ...కొందరు ... సామెతగా, జనసంఘంవారు దూరదృష్టితోనే చరణ్‌సింగ్‌తో స్నేహితంగా వ్యవహరించినా, ఆయన్ను పెంపకంలో వున్న సాధకబాధకాలన్నీ వారికి తెలియకుండా వుండదు. తమ భవిష్యత్ పథకాలను ముందుకు నెట్టడంలో మొరార్జీ ప్రధానిత్వంలో వున్న అవకాశం, చరణ్‌సింగ్‌వద్ద తమకుండబోదని వారికి తెలుసు. చరణ్‌సింగ్ స్వతహాగా బ్రాహ్మణద్వేషి. అందువల్ల సహజంగా జనసంఘం వ్యతిరేకిగా వుండాలి. అందువల్లనే 1967 తర్వాత ఉత్తరాదిన ఎస్. వి. డి. మంత్రివర్గాలు పతనమైనాయి. తమిళనాడులో అన్నాడు ఏ కారణంగా కామరాజ్‌కు అంత బలము ప్రోత్సాహము కలిగిందో, ఈ నాడు ఆ కారణంగానే చరణ్‌సింగ్‌కు, జె. పి. కి ఉత్తరాదిన అంతటి బలం చేకూరింది. బహుశా ఇది తాత్కాలికమేకావచ్చు.

ఏది ఏమైనా జనతాపార్టీలో ఊహించినంతగా సమైక్యత రాకపోవడం గమనార్హం. శక్తివంతమైన ఇందిరాగాంధి నాయకత్వాన్ని (కాంగ్రెస్‌ను కాదు!) నిర్మూలించాలనే భావంతో ఇట్లాటి రైలులో వచ్చిచేరిన సమైక్య భావోద్రేకం జనతా పార్టీ రూపంలో కొనసాగుతున్నదేగాని, వారిలో కూడా వ్యక్తిగతంగా, సిద్ధాంతపరంగా, అధికారం కోసంగా విభేదాలు, విరగకుండా తన సహజచాతుర్యంతో ఇతరులతో వ్యవహరిస్తున్నాడు కాలమే పరిస్థితులను చక్కబెట్టుకుంటుందనేది ఆయన గట్టినమ్మకం. ఇచులాటలు వుండనేవున్నాయి. అవి కాంగ్రెస్‌లోకంటే తక్కువేమీకాదు. జనతా పార్టీ కాంగ్రెస్‌కంటే ఏవిధంగానూ మేలు కాదనే అభిప్రాయానికి ప్రజలొస్తున్నట్టుంది. ప్రజల్లోని ఈ అభిప్రాయమే మూడునాలుగు వ్యాధిలోనే శాసనసభ ఎన్నికల్లో జనతాపార్టీకి ఆధిక్యతం ఓట్లు తగ్గిపోవడానికి సూచన అని రాజకీయ జ్ఞుల భావం. కాంగ్రెస్‌మీద కోపం తగ్గిందని, ఉత్తరాది హరిజనగిరిజన బలహీనవర్గాల ప్రజలలో జనతాపట్ల విముఖత ప్రారంభమైనదనికూడా ఢిల్లీ పరిశీలకులు భావిస్తున్నారు.

ఇట్లావుంటే ఒకనాటి స్వతంత్రపార్టీ ప్రముఖుడు, రిటైర్డ్ ఐ. సి. ఎస్. అధికారి, ఈనాటి ఆర్థిక మంత్రి అయిన శ్రీ పటేల్ సమర్పించిన బడ్జెట్ సహజంగా బొంబయి, గుజరాత్ పారిశ్రామిక వాణిజ్య వర్గాలకు అనుకూలంగా వుంటుందని భావించినా, అంత పచ్చి అనుకూలంగా వుంటుందని ఆశించని జనతా పార్టీలోని లెఫ్టిస్టు ఢిల్లీ సోషలిస్టులు ముఖం తప్పించి తిరగడం రాజకీయ పరిశీలకుల దృష్టిని తప్పించుకోలేదు. అందులో ఒక సోషలిస్టు కార్మిక నాయకుడు, ఒకమంత్రి "మా జీవితమంతా పోరాడి సాధించుకున్న వ్యక్తిత్వం ఈరోజు బడ్జెట్‌లో పోసిన పన్నీరు కావడం విచారం కల్గిస్తుంది" అని వెలిబుచ్చారు. ఎవరెన్ని అనుకున్నా తన బడ్జెట్‌తో జనసంఘీయులను సంతృప్తిపరచి (బాహాటంగా వారు తమ సంతృప్తిని వెల్లడించలేదనుకోండి!), గ్రామీణాభివృద్ధికి, వ్యవసాయ రంగానికి ఎక్కువ నిధులు కేటాయించామని చరణ్‌సింగ్ వంటివారిని సంతోషపరచి, నిజంగా రాజకీయంగా పారిశ్రామిక వాణిజ్యవర్గాలకిచ్చిన పటేల్‌గారి బడ్జెట్‌పై జనతాపార్టీ వామపక్షీయులంతా మింగలేక కక్కలేక సంకటస్థితిలో పడిపోయారు. దీనివల్లనే జనతాలో, కాంగ్రెస్‌లో వున్న వామపక్షీయులంతా ఏకంకావాలనే సి పి ఐ నినాదానికి కొంత ప్రోత్సాహం లభించింది. కాని పశ్చిమ బెంగాల్‌లో సిపిఎం అధికారానికి రావడంతో ఈ వామపక్షీయులు ఆ పార్టీపట్ల ఆకర్షితులవుతున్నట్టున్నారు. దీని పరిణామం ఏవిధంగా వుండబోతుందో చూడాలి.

ఇట్లావుంటే, కాంగ్రెస్‌లోని శ్రేష్ఠుడు బ్రహ్మానందరెడ్డి ఇందిరాగాంధీ ముఖాలో వ్యక్తిగాదిని చిన్నాభిన్నం ఇటు ఇందిరాగాంధీతో అటు బ్రహ్మానందరెడ్డితో ఇద్దరితోనూ పోరాడడం సాధ్యపడదనే ఉద్దేశ్యంతో, వారు బ్రహ్మానందరెడ్డి విషయంలో వ్యతిరేక పోకడను అనుసరించడంలేదు. అట్లనే బ్రహ్మానందరెడ్డికూడా ప్రతిష్ఠకోల్పోయిన ఇందిరాగాంధీతో సమైకంగా వ్యవహరించ కూడదనే దృఢ నిర్ణయానికి వచ్చినట్లున్నాడు. అందుకే ఆయన కాంగ్రెస్ వామపక్షీయులతో అహితంగా మెలగడంలేదు; పాము చావకుండా కర్ర



అజేయుడైన అబ్దుల్లా!

కాశ్మీర్‌లో షేక్ మహమ్మద్ అబ్దుల్లా అజేయుడని రుజువు చేసుకున్నారు. 76 స్థానాలుగల కాశ్మీర్ శాసనసభలో అబ్దుల్లా పార్టీయైన నేషనల్ కాన్ఫరెన్సుకు 43 సీట్లు వచ్చాయి. జనతా 13, కాంగ్రెస్ 10 సీట్లు సంపాదించుకోగలిగాయి.

నాలకు తనను గురిచేసిందెవరు? హోం మంత్రిగా తనను దిన్నబుచ్చిందెవరు?—ఇది బ్రహ్మానందరెడ్డిగారి స్మృతిపథంలో ఎప్పుడూ వుంటాయి. అదట్లావుంటే దవాళా, బ్రహ్మానందరెడ్డి ఒకటవుతున్నారనే భావం ఢిల్లీ కాంగ్రెస్ వర్గాలలో కలిగింపచేస్తున్నారు. ఎట్లా వుండబోతుందో వేచిచూడవలసిందే.

ఇది ఇట్లావుంటే, మేమూ ప్రభుత్వ పార్టీ అనిపించుకోవాలనేమో రాజ్యసభ

ఢిల్లీ రాజకీయ పరిశీలకుడు

బెంగాల్ 'రెడ్‌స్టార్'



పశ్చిమబెంగాల్ మార్క్సిస్టు ముఖ్యమంత్రి జ్యోతిబాసు, ఆయన సతి శ్రీమతి కమల

అసలు బ్రహ్మానందరెడ్డి సులభులైన రాజకీయవాది కాదు: అఖండుడు; పాతపనులవాలను మరచిపోయేవాడుకాడు. తనను నిష్కారణంగా ముఖ్యమంత్రిత్వం నుండి దించిందెవరు? ఆ తర్వాత అని, అనుమలోని కాంగ్రెస్ సభ్యులు కొందరు జనతా పార్టీలోకి వచ్చి గెత్తుతున్నారు. పార్లమెంటులో వుపన్యాసాలనుబట్టి చూచినా, ప్రవర్తననుబట్టి చూచినా అటు మంత్రు

—కొరవ 7వ పేజీలో

మద్రాసు 'సినీస్టార్'



తమిళనాడు ఎ. డి. ఎం. కె. ముఖ్యమంత్రి ఎం. జి. రామచంద్రన్, ఆయన ధర్మపత్ని శ్రీమతి జానకి.

పాకిస్థాన్ పరిణామాలు

పాకిస్థాన్ మళ్ళీ సైనిక పాలనకు లొంగి ప్రధాని భుట్టోతోపాటు పాలకులను, ప్రతిపక్షనాయకులను నిర్బంధించి, సైనిక ప్రధానాధికారి యాహ్యాఖాన్ సోమవారం వేకువ ఝామున పాకిస్థాన్ పరిపాలన తనచేతుల్లోకి తీసుకోవడం ఎవరూ ఆశ్చర్యపడవలసిన విషయం కాదు. పాకిస్థాన్ ప్రజలు మాత్రం ఈ పరిణామానికి ఎంతమాత్రం సిద్ధంగా లేరు. ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని ఆయన ఇచ్చిన హామీని నమ్మి ఆయన ఎన్నికలు జరిపించగలనని విశ్వాసంతో వ్యవహరించారు. ఎన్నికలలో ఎవరికీ స్పష్టమైన మెజారిటీ రాకుండా ఉండేందుకు ఆయన రహస్యంగా కుట్రలు పన్నారని ఇప్పుడు తెలుస్తోంది. ఎన్నికలు జరిపించగలనని ఆయనకు నమ్మకం కలిగించిన సలహాదారులు ఇప్పుడు ఆయనకు ఏమని సలహా ఇస్తున్నారో తెలియదు. ఆయన ఎట్టా వ్యవహరించబోతున్నాడో ఎవరికీ తెలియదు. ఆయన గతంలో ఇచ్చిన హామీలను నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు. ఆయన ఎట్టా వ్యవహరించబోతున్నాడో ఎవరికీ తెలియదు. ఆయన గతంలో ఇచ్చిన హామీలను నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు.

ఈ పరిణామాలు ఎట్టా వున్నా, ఎవరు ఎట్టా వ్యవహరించినా, ఎవరు ఎట్టా ఆలోచించినా, ఒక్క విషయం మాత్రం స్పష్టంగా వుంది. అదేమంటే, పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడాలంటే, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు అధికారానికి రావ

ఎద్దులబండి

తాతముత్తాతలనాటి పాత నమూనాను మార్చి కొత్త రూపం కల్పించబోతున్నారు!

వ్యవసాయ ప్రధానమైన మనదేశంలో ఎద్దుల బండికి ఒక ప్రత్యేకస్థానం ఉంది. అయితే, అంతవరకూ ఎద్దుల శ్రమను తగ్గించటంగాని, తక్కువ శ్రమతో ఎక్కువ బరువును లాగటకు తగిన బండి నమూనా తయారుకాలేదని చెప్పాలి.

ప్రధానమైన ఈ సమస్యను పరిష్కరించటకు భారత ప్రభుత్వంచే ఒక సారథ్య

ఐ. సి. ఏ. ఆర్.

సంఘం ఏర్పాటుచేయబడింది. దీనికి తగిన కొత్త నమూనాను తయారుచేసేపని భారత వ్యవసాయ పరిశోధనా పరిషత్తుకు, బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థకు అప్పగించవలెనని నిర్ణయించబడింది. అంతేగాక దీనికి సంబంధించిన ఆర్థిక సాంఘిక సమస్యలను నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్స్ రిసెర్చ్ సంస్థతో కలిసి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సంస్థ విపులంగా పరిశీలన చేయవలెనని నిర్ణయించబడింది. ఇప్పుడు వాడకంలోవున్న ఎద్దుల బండిపై ఇప్పటికంటే ఎక్కువ బరువు తీసుకొనిపోవడానికి అనువుగా దాని నమూనాను మార్చాలని, దీనిని లాగే ఎద్దుల శ్రమను తగ్గించి అవి ఎక్కువ కాలం పనిచేయగలిగేట్లు చూడాలని ఈ సారథ్య సంఘంవారు నిర్ణయించారు.

మన వ్యవసాయ రంగంలోను, గ్రామీణ ప్రాంతాలలో రవాణా సౌకర్యానికి అనేక శతాబ్దాలుగా ఎద్దులబళ్లు, ఎద్దులు ప్రధానమైన పాత్ర వహిస్తున్నాయి. అయితే ఏనాడో రూపొందించబడిన ఎద్దులబండ్ల నమూనాను మార్చి, ఎక్కువ బరువును తక్కువ శ్రమతో ఎద్దులు లాగే ఏర్పాటుచేయవలసివుంది. దీనికై ఈనాడు వివిధ సంస్థలు కృషిచేస్తున్నాయి.

కోటి 30 లక్షల బళ్లు

ప్రస్తుతం మనదేశంలో జంతుశక్తితో లాగబడే కోటి 30 లక్షల బళ్ళున్నట్లు అంచనా వేయబడింది. వీటిలో ఎక్కువ భాగం ఎద్దులచే లాగబడుతున్నాయి.

రోజుకు 2కోట్ల 80లక్షల హార్స్ పవర్ శక్తి

ప్రతిరోజూ మన దేశంలో ఎద్దుల

—తరువాయి 8 వ పేజీలో

మీ పంటలపై అధిక లాభాలు పొందండి...



అందుకే

ఏరీస్ ఎగ్రోమిన్

ఖిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం- మీ పంట దిగుబడులను 20% లేక అంతకుమించిగానీ పెంపొందించుకోండి

- ఎగ్రోమిన్ ఆకులపై వాడేందుకు అనువైన భారత దేశపు మొట్టమొదటి ఖిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం.
- ఎగ్రోమిన్ నీటిలో కరుగుతుంది. ఇతర ఎగ్రో-కెమికల్స్‌కు అనుగుణ్యమైనది.
- ఎగ్రోమిన్ రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని పెంపొందిస్తుంది.
- ఎగ్రోమిన్ పైరు నాణ్యతను, దిగుబడిని మెరుగుపరుస్తుంది.

ఇంకా వివరాలకు వ్రాయండి :
ఏరీస్ ఎగ్రోవెట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
పి.బి. బాక్స్ నం. 9417, బొంబాయి 400 093

అప్పారావుగారు హేతువాదే- కానీ కర్మసిద్ధాంతాన్ని పరోక్షంగా అంగీకరించారు!

[నెల్లూరులో జూన్ 12 తేదీ వర్ధమాన సమాజాధ్వర్యాన జరిగిన 'వైతాళిక వైజయంతి' సభలో నవయుగ వైతాళికుడు గురజాడవారిగూర్చి అధ్యక్ష ఉపన్యాసించి, స్వర్గీయ అల్లూరు రామరెడ్డి స్వర్ణపతకం సన్మానం స్వీకరించారు. ఆ ఉపన్యాస వ్యాసంలోని మొదటి రెండుభాగాలను గత రెండువారాలలో అందించాము. ఇప్పుడు ముగింపుభాగాన్ని చదవండి. సం.]

థియోసాఫీపైన అప్పారావుగారికి ఏటువంటి సద్భావమూలేదు. బ్రహ్మసమాజం పట్ల కొన్ని సద్భావాలున్నా ఆ మతాన్ని ఆదరిస్తున్న పెద్దల పాలిటిక్సును ఆయన కాంగ్రెస్ట్టిఫుంలో మాటుగానే నమ్మేవారు. అప్పారావుగారు హేతువాదేగాని నాస్తికులుకారు. ఆయన భగవద్గీతపైపు మొగ్గుతారు. కళ కళకు ప్రయోజనముందని గుర్తించి కళకోసమే కళ అన్న వాదాన్ని ఖండించినా ఆయన కర్మసిద్ధాంతాన్ని పరోక్షంగా అంగీకరిస్తున్నట్లు కనబడుతుంది. గోమఠం శ్రీనివాసాచార్యులగారి హరిశ్చంద్ర ఆంగ్లనాటకానికి పీఠిక రాస్తూ అప్పారావుగారు ఇలా అన్నారు. "వాతావరణ వంశపారంపర్య ప్రభావాలు శీలస్వభావ స్థితిగతులను నిర్ణయిస్తాయనే అభ్యుదయ సిద్ధాంతం యింతవరకూ పెంపొందిన జ్ఞానదృష్టితో యెంతో హేతుబద్ధంగా కనిపిస్తుంది. అయినప్పటికీ జీవితంలో హెచ్చుతగ్గులు యెందుకు కలుగుతున్నవో కర్మసిద్ధాంతంసమాధానపరిచిన తరా మరియేదీ అభిప్రాయమైనదైనా ఆధునికమైనదైనా అవాబు ఇవ్వడంలేదు. అన్ని విశ్వాసాలకంటె కర్మ సిద్ధాంతం జీవిత వ్యాఖ్యానాల హేతువులకనుకూలమైన సమర్థన."

అప్పారావుగారి ఈ వాక్యాలు అప్పారావుగారిలో సామ్యవాదాన్ని చూడాలనుకొనే వాళ్లకు మింగుడుపడవు. "తర్కదృష్టితో కర్మసిద్ధాంతం సత్యానువూని మెచ్చదమే గాని దాన్ని మొత్తంగా తాను ఒప్పేను

అభ్యుదయ

కోడమేమీ కాదిది" అని కె. వి. రమణారెడ్డిగారు అప్పారావుగారిని సమర్థించ చూస్తున్నారు. జీవిత వ్యాఖ్యానాలు ఎందుకు ఏర్పడతాయో ఆర్థిక సిద్ధాంతాన్ని ఇంకొంచెం ముందుకు తీసుకెళ్ళి శాస్త్రీయంగా వర్ణించే సోషలిజం సిద్ధాంతాలు, కూలంకషంగా వివరించే శాస్త్రీయ సామ్యవాద సిద్ధాంతాలు అప్పటికి అప్పారావుగారికి పరిచయం కాకపోవచ్చు. అప్పారావుగారు కర్మసిద్ధాంతాన్నే నమ్మేవారు. ఆ సంగతిని ఆయన మాటలే మరికొన్ని స్పష్టపరుస్తాయి. "వరకట్నమే వరవ-వధి-ఫలితంమాటతరువాత." ఇది కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన' అనే గీతా వాక్యానికి ప్రతిధ్వని కాదా? అప్పారావుగారు గీతను ఎంతగా గౌరవిస్తారో కన్యాశుల్కం చివరకు నాలుకూనే వుంది. సౌజన్యరావుపంతులు మధురవాణికి భగవద్గీత పుస్తకాన్ని ఇచ్చారు.

అనేకకర్మేగాని కన్యాశుల్కం ఎవరిపాదపడా గాలిమూటాంది! ఆ ప్కారమే నడుస్తుంది. ప్రపంచంలోని మహాప్రస్థానాలగే కన్యాశుల్క కర్తృత్వ విషయం వివాదం కాక తప్పలేదు. వాడిలోవారు కొన్ని Ulterier motivesతో ఒక ప్వాండలునేస్తే ఆ సూత్రం రమ్మీనాథ శాస్త్రి పెద్దగాచవ చేప్పాద్దారు. గోమఠం శ్రీనివాసాచార్య కన్యాశుల్కం రాశారని అప్పారావుగారు అనువదించారని మొదటి అభియోగం. అది మెల్లగా శ్రీనివాసాచార్య సహాయంచేశాడన్న వాదానికి పల్టీందింది. తరవాత అంతా గాలికి ఎగిరిపోయింది.

కన్యాశుల్క కర్తృత్వ విషయంలో నాకెప్పుడూ సందేహంలేదు. అది అప్పారావుగారి రచనే! అయితే ఒక వ్యక్తి వారికి సహాయంచేశాడు. అతని పేరుమాత్రమే తెలుస్తుందిగాని వివరాలు తెలియడంలేదు.

మొదటి కన్యాశుల్కాన్ని 1892 ఆగస్టు 24వ తారీఖున ఆనందగజపతిసమక్షంలో విజయనగరం జగన్నాథ విలాసినీ నాటక సమాజంవారు ప్రదర్శించారు. అప్పారావుగారునాటకాన్ని రాసినా నాంది ప్రస్తావనలు రాయలేదు. ఆ లోటును ముదుంబై వరాహ నరసింహస్వామిగారు తీర్చారు. సంస్కృతంలో నాంది ప్రస్తావనలు రాశారు. వాటిని మేడేపల్లి వెంకటరమణాచార్యులు గారు సరిదిద్దారు. ఈ నాంది ప్రస్తావన

—తరువాయి 8 వ పేజీలో

రైతులను తమవైపుత్రిప్పుకోను సంస్థానంవారి వ్యర్థప్రయత్నం!

వెంకటగిరి జమీందారీగ్రామాలలో మూడురోజులపాటు పర్యటించి, రైతుల కష్టనష్టాలు విచారించి, వారి సాంఘిక ఆర్థిక స్థితిగతులను అంచనావేసి, జమీందారీపాలనలో జరుగుతున్న దౌష్ట్యాలను దురాగతాలను స్వయంగా తెలుసుకున్న 'రంగనాయకులు కమిటీ' ఇటు రైతులలో ఎంతసంచలనం కల్గించిందో, అంతకంటే ఎక్కువగా అటు జమీందార్లలో కలవరం కల్గించినట్లుంది. రాజాగారు, ఆయన తాబేదార్లు వెంటనే రైతులను కలుసుకొని, వారిని తమపక్షానికి త్రిప్పుకోడానికి ప్రయత్నించారట. రంగాగారి విచారణసభ ముందు తాము ఏ వాఙ్మూలమూ ఇవ్వలేదని, జమీందారీపాలనలో ధర్మం నాలుగు పాదాలమీద నమ్మకంగా నడుస్తూ తమకు సుఖశాంతులు కలుగజేస్తూందని పత్రాలు రాసివ్వవలసిందిగా రైతులను బలవంత పెట్టారట. రైతులు అందుకు ఒప్పుకొనక పోయినా పాలకులు తమప్రయత్నం మానలేదట. ఈ దశలో 29 ఆగస్టు 1931 నాటి 'జమీందారీరైతు' సంచిక 'మునళ్ళసందుగ ప్రారంభమైనది' అనే శీర్షికతో ఒక సంపాదకీయం రాస్తూ, జమీందారీ రైతులను ఉత్సాహపరుస్తుంది; మాటను కట్టుబడివున్నందుకు అభినందిస్తుంది; పాలకుల కుట్రలను బట్టబయలు చేస్తుంది. చదవండి ఆ సంపాదకీయం–

"మునళ్ళసందుగ ముందు లేదు. వెంకటగిరి జమీందారీ రైతులకు వస్తుతుపు నందే ప్రారంభమైనది. రైతులు తమ్ము తాము రక్షించుకొనను కొంపగోడెను నిలువబెట్టుకొనుటకు అపూర్వోత్సాహముతో జాగరణమునుపొంది కొంతపని

'జమీన్ రైతు' తొలిసంపుటాలలో

చేయ సంకల్పించుకొనగనే సంస్థానము నకు గుహలో నిద్రించు మృగరాజునకు మినుములుపెట్టి గ్రాఘంగము గలిగించి నట్లైనది. ఆత్మబలిదానపూర్వమై ఆస్తి సర్వస్వనిర్మూలనహేతువై ముందు రాజాగారి అధ్వర్యమున సాగింపబడుచున్న యీ మహాయజ్ఞము రైతుల జయలక్ష్మి నవ్వుతో విరాజిల్లు నవోదిత ఉషస్సుగా నున్నది. ఒకపికిలేనిది నశ్యము బయట నున్నది. మథించనిది వెన్నమనకు వచ్చదు. మథించనిది ప్రాప్తించదు. పైన త్యాగోద్దీపితముగానిది, లభించిన జయమునకు గూడ విలువతక్కువయేఉగును. యజ్ఞానికిఫలమును చరితుడుటకే సంసిద్ధులైనరైతులకు సంస్థానమువారి నూతనయత్నములు భయావహములు కానేరవు. రైతుకు విజయము దైవనిర్దిష్టము. ఇక అవభృదస్నానమెప్పుడన్నదేప్రశ్న.

రంగనాయకులు కమిటీవారి యెదుట నొసంగిన వాఙ్మూలముల కాదనిపించుటకు వెంకటగిరిలో తీవ్రప్రయత్నములు జరుగుచున్నట్లు మాకొక విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:

"తే25వ నుండి ... యింటిలో నీది విరామములేక సభలు జరుగుతూవున్నాయి. రైతుల పిలిపించి తాము ప్రొఫెసర్ రంగాగారి యెద్ద ఏ స్టేటుమెంటును యివ్వలేదనియు, వారు వ్రాసుకొనినదంతయు అబద్ధమనియు, రాజాగారి పాలనము సుఖముగా యున్నదని కొన్ని ప్రతులు వ్రాయించి దస్కతులు పెట్టమని బలవంతపరచుచున్నట్లు తెలియుచున్నది. అట్లు చేయనిచో డిక్రీల అమలు జరిపెదమనియు పశువుల కంచెలలోనికి రానీయమనియు బెదరించుచున్నారట. ఇంతవరకు ఏ రైతు గాని దస్కతు పెట్టలేదు. సంస్థాన ఉద్యోగుల నలుదిశల ప్రచారమునకు పంపుచున్నారు."

ధైర్యముగ మాటమీద నిలచిన రైతులను మేము హృదయపూర్వకముగా అభినందించుచున్నాము. ఇంతలో క్రొత్తదైన

—తరువాయి 8వ పేజీలో

దోమలు ఈగలు పట్టణాలను వదలి పల్లెలమీద పడ్డాయి!

దోమలు, ఈగలబాధ ఇంతవరకు పట్ట ణ్ణానికేమాత్రం పరిమితమై వుండేది. పట్టణవాసులు వాటి గూర్చి గగ్గోలు పెడితే పల్లెవాసులు చాలా సంతోషించేవారు. వెళ్ళి చెప్పేవారు. మురికి కాలువలు ఉన్న చోట్లో దోమలు వృద్ధికి కారణంగావుండేది. పల్లెల్లో పరిశుభ్రమైన వాతావరణానికి నిదర్శనంగా పేర్కొనబడేది. ఇప్పుడీ పరిస్థితి తల్లక్రిందులైంది. నెల్లూరుజిల్లాలో దోమలుతగ్గాయని పట్టణాలను వదిలి పెట్టి పల్లె ముట్టడికి బయలుదేరినట్టున్నాయి. దోమలొక్కటే కాదు, వాటికి ఈగలుతోడైనాయి. రెండూ కలిసికట్టుగా, పల్లె ప్రజల్ని పట్టణాలకు వెంటాడవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

ఇది అతిశయోక్తితో చెప్పే మాటేమీ కాదు. గ్రామాలలో దోమలు, ఈగలబాధ ఎక్కువగా వుంది. రెండునెలలు వదిలితే, రకరకాల పురుగుల పీడకూడా తప్పదంతేదు. దోమలు, పురుగులతో రాత్రిపూట జాగారమైతే, ఈగలతో పగటిపూట ఒక్కక్షణం స్థిమితంగా కూర్చొనే వీలులేకుండా పోతున్నది. దోమలు, ఈగలు ప్రజల ఆరోగ్యానికి ఎంత భంగకరమో వేరుగా చెప్పవలసిన అవసరంలేదు. ఇదివరకు సంవత్సరాల్లో మరచిపోయిన మలేరియా మళ్ళీ ప్రత్యక్షమవుతున్నదంటే, దోమల నిర్మూలన అవసరాన్ని గుర్తించాలి. వీటివల్ల బ్యాక్టీరియా, ఇతర అనేకరకమైన వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఈగలుతెచ్చే జబ్బు ఎంతో ఆరోగ్యవంతులనైనా మంచం పట్టిస్తుందనగదా! పట్నంలో దోమల నివారణకు ముమ్మరమైన చర్యలు తీసుకుంటారు. డి. డి. టి వంటి మందులు స్ప్రే చేస్తారు; ఇతర అనేక చర్యలు తీసుకుంటారు. మరి పల్లెల్లో ఆరోగ్యశాఖ వారు ఇటువంటి చర్యలేవీ తలపెట్టరెందువల్ల? గ్రామప్రజలు కోరలేకపోవటమా? అసలు యత్నం చేయకపోవటమా?

జిల్లావార్తలు

ఏవి గ్రామాలను దోమలు, ఈగలు ముట్టడించి ప్రజల రక్తం త్రాగుతున్నాయో నిర్ధారించి, జిల్లా ఆరోగ్యశాఖవారు వాటి నివారణకు తక్షణం చర్యలు తీసుకోవడం అవసరం. గ్రామాల్లోని హరిజన గిరిజన వాడలకు వీటితాకిడి మరీ ఎక్కువగా వుంటుంది. వారికికూడా ఈబాధ నుండి విముక్తి కల్గించడం అవసరం.

ఇళ్ళ స్థలాలు లెవలింగ్ గ్రాంటు

మాగాణి ప్రాంతాల్లో పేదలకు ఇచ్చే ఇండ్లస్థలాలు లెవల్ చేసుకునే శక్తిలేక, ఇండ్లు కట్టుకోక సంవత్సరాల పర్యంతం అట్లనే వుంచుతున్నారు. అందువల్ల ఇళ్ళ స్థలాలిచ్చినవారికి లెవలింగ్ గ్రాంటుకూడా మంజూరుచేయాలని, స్థానిక శాసనసభ్యులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికితెచ్చి మంజూరుకు కృషిచేయాలని, కేసుంటపాడు సర్పంచ్ శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి ప్రవేశపెట్టిన ఒకతీర్మానాన్ని, 29తేది జరిగిన కోవూరు సమితి సమావేశం ఆమోదించింది.

స్థలాలు మంజూరుచేసినంతనే ప్రయోజనంలేదు. స్థలంతోపాటు దాన్ని లెవల్ చేసుకోడానికి, ఇల్లుకట్టుకోడానికి సహాయం చేస్తేనేవుపయోగం. స్థలంలేని పేదవారు, దాన్ని బాగుచేసుకోడానికి, ఇల్లు నిర్మించుకోడానికి వనరులుపాయలుకూడా స్వంతంగా భరించుకోలేరు. అందువల్ల ప్రభుత్వమే ఆ సహాయంకూడా చేయాలి. వంద ఉత్తమ్నలావిద్యేలకులు, ఇల్లుకట్టుకునే సహాయంతో

—కొరవ 11 వ పేజీలో

మాటకచేరి

★ ఒంగోలులో కవిత్రయ జయంతి
★ 'విరసం'లో శ్రీశ్రీ ప్రహసనం!

దాదాపు ఒకటిన్నర సంవత్సరం అయిందేమో- మన నెల్లూరు వర్తమాన సమాజం నమూనాలో ఒంగోలులో వర్తమాన సమితి అనే కొత్త సాహిత్య సంస్థ స్థాపించి అప్పటినుంచి ఒకవిధంగా మన వర్తమాన సమాజానికి అనుబంధసంస్థగానే ప్రారంభించబడింది. రెండూ పరస్పరం సంప్రదించుకొని సభలు గిభలు ఏర్పాటు చేసుకుంటూ ఉండాలనే ఒప్పందం ఒకటి అనధికారికంగా ఉండేది. ఐతే తర్వాత తర్వాత ఆ ఒప్పందం అమలుకాలేకపోయిందనుకోండి. ఐనా నిరాటంకాన్ని దేమీలేదు. వర్తమాన సమితి దినదిన ప్రవర్ధమానమవుతూ నెలనెలా సాహిత్యసభలు సమావేశాలు నిర్వహిస్తూ ఒంగోలులో సాంస్కృతిక సంచలనం కల్గిస్తూనేవుంది. ఐతే తన కార్యక్రమాలన్నిట్లోనూ వర్తమాన సమాజాన్ని నమూనాగా పెట్టుకొని, ఆ దారిన్నే సాగుతూంది.

అమర్త్య వేమన జయంతి నిర్వహించారు; ఇటీవల 'కవిత్రయజయంతి' జరిపారు. ఇవన్నీ వర్తమానసమాజం ఫక్కీలోనే జరిగిన కార్యక్రమాలు. వర్తమాన సమితి అధ్యక్ష కార్యదర్శులు డాక్టరు దారా రామనాథశాస్త్రి వి. రాధాకృష్ణమూర్తి తదనంతరం జయంతులపట్ల పెహరిండచేయాలని, సన్మానదాతలను ప్రదాతలను రాబట్టాలని గట్టిగా ప్రయత్నిస్తున్నట్టున్నారు. ఈ సంస్థ ప్రారంభించబడినప్పుడు శిరాకొల్లు సుబ్బారావు అనే సాహిత్యాభిమాని ప్రతియేటా కవిత్రయ జయంతులు జరపడానికి ముందుకు

"గోపి"

వచ్చారు; అందగ్గాను తనమామగారి పేర బసవేల రూపాయల శాశ్వత నిధిని ఏర్పాటు చేయగలనని అప్పటి ప్రారంభోత్సవ సభలో వాగ్దానంచేశారు.

ఆ వాగ్దానం ఇప్పటికి నెరవే, మొన్న 26 తేది ఒంగోలులో కలెక్టరు వైద్యనాథ అయ్యర్ గారి అధ్యక్షతన వర్తమాన సమితి ఒకే ఒక సభలో ఏర్పాటుచేసి మగ్గురి జయంతులు, మూడు ఉపన్యాసాలు ఏర్పాటుచేసి, ముగ్గురు కర్తలకూ శాలువాలు కప్పి సన్మానించి పంపింది.

—కొరవవ 11 వ పేజీలో

1979 మార్చినాటికి విజయవాడ మద్రాసు మధ్య ఎలక్ట్రిక్ రైళ్లు!

అన్నీ అనుకున్నట్టు జరిగితే—ఆ పైన అదృష్టం బాగుంటే—1979 మార్చినాటికి విజయవాడ మద్రాసు మధ్య ఎలక్ట్రిక్ రైళ్ళు పరుగు తీస్తుమని రయ్యిమని తిరుగుతాయి. 1972 సెప్టెంబరులో ప్రారంభించబడిన ఈ విద్యుదీకరణ కార్యక్రమం ఈ ఐదేళ్ళలో హెచ్చుతక్కువ 65 శాతం పని పూర్తయింది. ఇక మిగిలిన 35 శాతం పని మరి రెండేళ్ళలో జగ్గంపని రైల్వే ఉన్నతాధికారులే హామీయిస్తున్నారు గనుక నమ్మడానికి మనకు అట్టే ఇబ్బంది ఉండనవసరంలేదు.

ఈ విద్యుదీకరణ కార్యక్రమానికి 1972 లోనే శ్రీకారం చుట్టబడినా, పని ప్రారంభమయ్యేసరికి 1974 వచ్చింది. అప్పట్నుంచి చురుగ్గా పనిసాగిస్తే ఇప్పటికి వైరింగు దశకు చేరుకున్నది. మొన్న 4తేదీ సౌత్ సెంట్రల్ రైల్వే కొత్త జనరల్ మేనేజరు శ్రీ బి. వెంకటరమణి ఆ వైరింగు పనికి బిట్రగుంటలో ప్రారంభోత్సవం జరిపారు లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవంచేసిన తర్వాత బిట్రగుంట ప్లాట్‌ఫారంమీద సభ జరిగింది. రైల్వే ఎలక్ట్రిఫికేషన్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు శ్రీ ఎస్. నాగరాజన్ స్వాగతిస్తూ, గూడూరునుంచి విజయవాడవరకు ప్రతి 40 కి. మీ కు ఒకటిచొప్పున ఆరు ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్లు నెలకొల్పబోతున్నామన్నారు. దేశంలో ఇప్పటికి 4800 కి. మీ. లలో ఎలక్ట్రిక్ ట్రెయిన్లు నడుస్తున్నాయన్నీ ఈ విజయవాడ-మద్రాసుమధ్య ఎలక్ట్రిఫికేషన్‌కూడా పూర్తయితే మొత్తం 5180 కి. మీ. అవుతాయని అన్నారు. తర్వాత నెల్లూరు డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు శ్రీ ఎస్. కోటేశ్వరరావు మాట్లాడుతూ- నెల్లూరు, ఒంగోలు జిల్లాలలో- అంటే గూడూరునుంచి ఒంగోలుదాకా అన్నమాట- పనిచాలా త్వరగా జరుగుతుందన్నారు. మరి మిగతా ప్రాంతంలోకూడా అట్లాగే జరిగితేకదా ఫలితం ఉంటుంది? తర్వాత డెప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు శ్రీ ఎ. జె గురుశంకర్ వందనాలతో సభ ముక్తసరిగా ముగిసింది.

మా ప్రత్యేక విలేఖరి

-ఇదీ ఆనాటి ప్రారంభోత్సవ సభా విశేషాలు. ఇక ఈ విద్యుదీకరణ పథకం వివరాలు విన్నడి:

1972 సెప్టెంబరులో ఈ పథకం మంజూరైందని పైన చెప్పుకొన్నాం. 1973 అక్టోబరులో ఈ పథకాన్ని రెండుగా విభజించి విజయవాడ-గూడూరు మధ్య ఎలక్ట్రిఫికేషన్ పనిని సౌత్ సెంట్రల్ రైల్వేవారికి, గూడూరు—మద్రాసు నడుమ విద్యుదీకరణను సదరన్ రైల్వే వారికి అప్పగించారు. సౌత్ సెంట్రల్ రైల్వే వారు తమ పనిని మళ్ళీ రెండుభాగాలుచేసి గూడూరు-ఒంగోలు మధ్య ఎలక్ట్రిఫికేషన్ను మద్రాసు బెస్టు అండ్ క్రాంప్టన్ ఇంజనీరింగ్ కంపెనీవారికి; ఒంగోలు-విజయవాడమధ్య పనిని కలకత్తా ఎస్. ఎ. ఎఫ్. ఇండియా కంపెనీ వారికి కాంట్రాక్టు ఇచ్చారు.

విజయవాడ-గూడూరు మధ్య ఎలక్ట్రిఫికేషన్ను రెండు దశలుగా విభాగించారు. దట్యాదస్సం సగ్గా సమయానికి వున్నట్లుగా అందుకొంటుంటే, తొలిదశ విజయవాడ నుండి బిట్రగుంటదాకా 1978 డిసెంబరు నాటికి; రెండవదశ బిట్రగుంటనుంచి గూడూరువరకు 1979 మార్చికి పూర్తిచేయగలరని అధికారుల అంచనా. మద్రాసు సదరన్ రైల్వేవారుకూడా మద్రాసు నుంచి గుమ్మడిపూడివరకు 1978సెప్టెంబరు నాటికి, గుమ్మడిపూడినుంచి గూడూరుదాకా 1979 మార్చికి పూర్తిచేయగలరని అధికారుల ఊహ. అంతా సవ్యంగా జరిగితే 1979 మార్చికి పని పూర్తవుతుందన్నమాట.

విజయవాడ గూడూరు మధ్య విద్యుదీకరణకు మొత్తం 38 కోట్లా 19 లక్షలవుతుందట. ఇప్పటికి 17 కోట్లు ఖర్చు అయిందట; ఈ ఆర్థిక సంవత్సరంలో 6½ కోట్లు వినియోగిస్తారట.

మొన్న జనరల్ మేనేజరు వెంకటరమణిగారు ప్రారంభించిన వైరింగ్‌పని మొదట బిట్రగుంట ఒంగోలు మధ్య జరుగుతుంది. త్వరలో బాపట్లలోకూడా వైరింగ్ పని మొదలుపెట్టి ఇటు ఒంగోలుదాకా పూర్తిచేస్తారట. ఈ రెండు భాగాలపని పూర్తిఅయిన తర్వాత బాపట్ల విజయవాడ మధ్య వైరింగు జరుగుతుందట.

మొత్తానికిది బృహత్కర్మమే! రైల్వేశాఖ పట్టుదలతో చురుగ్గా తలెత్తగా చెయ్యగల్గుతూంటేనే మరో ఇక్కడైతే కనీసం ఏ పాతికేళ్ళో పట్టుండేది. ఏమైనా 1979 మార్చిలో నెల్లూరు స్టేషన్లో ఎలక్ట్రిక్ ట్రెయిన్ ఎక్కి రెండుగంటల్లో మద్రాసు సెంట్రల్ స్టేషన్లో దిగబోతామన్నమాట! ఇప్పుడు ఊహించుకుంటేనే సంతోషానికి పట్టపగ్గాలుండడంలేదుకదూ! ★

కర్నూలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మున్సిఫ్‌కోర్టు

O. S. 753/75 E. P. 130/76

జి. గునుపాటి కోటారెడ్డి —అర్జీదారుడు,

చిన్నరత్నారెడ్డి రామిరెడ్డి R/o కొండాపురము (via)కర్నూలు-రెస్పాండెంటు

ఈ నెంబరులోని రెస్పాండెంటు తాలూకు స్థిరాస్తులను పైకోర్టువారి ఎదుట 20-7-1977 తేదిన పైకోర్టులో ఉదయము 11 గంటలకు వేలము వేయబడును. కొనదలచినవారు పాల్గొనవచ్చును.

షెడ్యూలు.

కర్నూలు డిస్ట్రిక్టు గూడూరు సబ్ డి॥ లో చేరిన కొండాపురము గ్రామములోని రెస్పాండెంటు తాలూకు ఆస్తి వివరము.

సర్వే నెం,	య-సెం	చేరిపేరు	డి.హో. విలువ	మినా విలువ
1) 52	2. 30	గోర్లగడ్డచేను పూర్తి	రు. 300.	రు. 3,000.
2) 57 A	3. 47	డిటో	రు. 500.	రు. 6,000.
3) 135/2	9. 90	బావనిచేను పూర్తి	రు. 1000.	రు. 10,000.
4) 134	2. 60	బైరివానిచేను	రు. 1000.	రు. 3,000.
5) 59/B 1	3. 92	చిరంగి రామునిపట్టి పూర్తి	రు. 400.	రు. 6,000.
6) 59/B 3	1. 30	డిటో	రు. 500.	రు. 3,000.
7) 59/A 2	5. 22 పైకి 2. 61	చిరంగి రామునిపట్టి	రు. 500.	రు. 6,000.

హద్దులు:- [తూ] తిమ్మారెడ్డి వంపు. [ప] నారాయణరెడ్డి చేను. [ఉ] లోకేశ్వరరెడ్డి చేను. [ద] తిమ్మారెడ్డి చేను.

8) 62/1	0. 51	రేగడిచేను మూడు		
9) 62/3	11. 41	నెంబర్లు కలిసి	రు. 1,000.	రు. 19,000.
10) 62/5	2. 10	ఒకేస్థాయిగావున్నవి.		

ఈ మూడు నెంబర్లపైకి 7. 01 మాత్రమే.

హద్దు :- [తూ] తిమ్మారెడ్డి వంపు [ ] S. No. 61, 64 నెంబర్లు. [ఉ] S. No 59/3 [ ] S No. 63 A.

11) 58/2	5. 08 పైకి 2. 08	బైరివానిచేను	రు. 1,000.	రు. 3,000.

హద్దులు:- [తూ] S. No. 52, 57 A. [ప] S. No. 54. [ఉ] S. No. 134. [ద] దుబ్బ లక్ష్మన్న వంపు.

షరా:-(1) పైన చూపిన ఆస్తులలో ప్రతివాదికి రావలసిన 1/3 భాగము మాత్రమే వేలము వేయబడును.

(2) పై ఆస్తులు 17-5-1968 తేదిన రు. 10,000/- అసలు బాకీకిన్ని అందుకు నెంకు నూటికి 1-00 వడ్డీకిన్ని డిక్రీహోల్డరుకు, (1) చిన్నరత్నారెడ్డి నారాయణరెడ్డి రామిరెడ్డి లక్ష్మిరెడ్డిగార్లకే మాపుదాయకము వుండబడినవి. సదరు ఆయకం పూర్తి బాకీకి లోబడి వేలంవేయబడును.

— అన్నమరాజు సుందరరామయ్య.
డిక్రీహోల్డరు అడ్వకేట్, కర్నూలు.

నెల్లూరు కబుర్లు
విమర్శకుడు

యూనివర్సిటీ ఫస్టు!



వి. ఆర్. కాలేజి విద్యార్థి పాగూరు నారాయణ బి.ఏ. డిగ్రీ పరీక్షల్లో డిస్టింక్షన్ తెచ్చుకొని, యూనివర్సిటీ అంతటికీ ప్రథమునిగా కృతార్థుడయ్యాడు. ఎస్. వి. యూనివర్సిటీ బి. ఏ. లో ఈ సంవత్సరం డిస్టింక్షన్ పొందిన విద్యార్థి ఇతడొక్కడే! ఈ అబ్బాయి లెక్కలు, ఎకనమిక్స్, స్టాటిస్టిక్స్ విద్యార్థి. బి.ఏ.లో ప్రథమునిగా డిస్టింక్షన్ మార్కులతో పాసవుతూ వచ్చాడు.

యూనివర్సిటీకి ఫస్టుగావచ్చిన గౌరవం ఇటీవలెవ్వరూ మన నెల్లూరికి కలగలేదు. వి. ఆర్. కాలేజీయేగాదు, ప్రతి నెల్లూరీయుడూ ఉప్పొంగిపోయే ఫలితం ఇది. నారాయణను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

ఇంకొక సంగతి-ఈ విద్యార్థి పేద కుటుంబానికి చెందినవాడు. ఆతని తండ్రి-నెల్లూరు వెంకటాచలపురం వాసి. పాగూరు సుబ్బరామయ్య బజ్జు కొట్టుకుంటాడు. 'కలి కష్టకాలును కలెక్టరవుతాడా?' అంటుంటారు. అవుతాడని నిరూపించు నారాయణా!

డిగ్రీఫలితాలు

బి. ఏ. బి. ఎస్. సి., బి.కాం. డిగ్రీ ఫలితాలు దిగువ ఇస్తున్నాము. బ్రాకెట్లలో ఉన్నది ఫస్టు, సెకెండ్ క్లాసు వివరాలు.

కాలేజి	హాజరైన వారు	పాసైన వారు	శాతం
బి. ఏ.			
వి.ఆర్.సి.	81	27	33
		(1,7)	
		డిస్టింక్షన్ 1	
,,(ఆనర్స్)	16	2	13
		(-,1)	
డి. కె.	62	41	66
		(2,9)	
విద్యానగర్	49	33	67
కావలి	91	62	68
		(9,18)	
గూడూరు	27	12	45
వెంకటగిరి	15	8	53
		(-,3)	
బి.ఎస్.సి.			
వి. ఆర్.	100	70	70
		(17,42)	
,,(ఆనర్స్)	15	9	60
		(1,7)	
డి. కె.	45	26	58
		(11,14)	
విద్యానగర్	36	26	72
		(11,12)	
		(డిస్టింక్షన్3)	
కావలి	34	24	71
		(9,11)	
		(డిస్టింక్షన్2)	
గూడూరు	25	13	52
		(2,9)	
వెంకటగిరి	19	11	58
		(2,9)	
బి. కాం.			
వి. ఆర్.	209	132	62
		(12,62)	
,,(ఈవినింగ్)	90	35	39
		(-,15)	
డి. కె.	20	14	70
		(1,9)	
సర్వోదయ	122	73	60
		(5,38)	
కావలి	64	51	79
		(9,28)	
గూడూరు	57	37	65
		(6,18)	
వెంకటగిరి	116	62	53
		(3,24)	
ఇంటర్			
డి. కె.	208	83	40
		(24,39)	
గూడూరు	127	64	50
వెంకటగిరి	109	45	41
సూళ్లూరుపేట	42	27	63

బి.ఎస్సి. లో విద్యానగర్, బి. కాం. లో కావలి జిల్లాలో ప్రథమ స్థానంలో వచ్చాయి.

ఇంటర్‌లో ఫస్టు



కావలి జవహర్ భారతి విద్యార్థి వై. హనుమంతరావు ఇంటర్మీడియట్ పరీక్షల్లో 750 మార్కులకుగాను 598 మార్కులు తెచ్చుకున్నాడు. మాకు తెలిసినంతవరకు జిల్లాలో ఫస్టు ఈ అబ్బాయే. జవహర్ భారతి లెక్చరరు శ్రీ యరగుడిపాటి మాధవరావు కుమారుడితను.

అధికారవర్గం

నెల్లూరు ఆర్. డి. ఓ. శ్రీ ఎం. రంగారావు, ఆర్. టి. ఓ. శ్రీ ఎం. సూర్యనారాయణరావు, మునిసిపల్ కమీషనరు శ్రీ ఎం. వి. సుబ్బారావు బదిలీఅయ్యారు. శుభవార్త!

వారి స్థానంలో వరుసగా ఉదయగిరి నుండి శ్రీ యు. సూర్యనారాయణ, కాకినాడ నుండి శ్రీ వి. రాఘవాచారి, గుంటూరు నుండి శ్రీ బి. శ్రీనివాసులు నియమింపబడ్డారు.

నెల్లూరు మునిసిపల్ హెల్తాఫీసరు శ్రీ సూర్యనారాయణ మూర్తి, శ్రీ సుబ్బారావు వచ్చి నెలకాలేదు; ఇప్పుడు ఆయనపోయి, గుంటూరునుంచి ఫల్గుణరావుగారొచ్చి దార్జి తీసుకున్నారు.

* * *

గూడూరు సబ్‌కలెక్టరు శ్రీ బంగారు స్వస్థానమైన వెంబాలకు పోయారు. వారి స్థానంలో నెల్లూరులో అసిస్టెంటు కలెక్టరుగా వుండిన శ్రీ ఎస్. పి. ప్రసాద్ నియమింపబడినారు.

ప్రసాద్ దిరువ వ్యక్తి ఉండిందే నూనూగు మీసాల నూత్న యవ్వనుడు. మంచి నియామకం.



వధూవరులు విజయకుమార్-ప్రీతతో ఆమ్మాయితండ్రి పి. ఓబులరెడ్డి (ఎడమ చివర), అబ్బాయితండ్రి డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి (కుడివైపు చివర)

డాక్టర్ల బదలీ

గడువు దాటినవేసవిలోండి; నెల్లూరు డాక్టర్లు ఒక్కసారి సామూహికంగా తరలి వెళ్లారు. డాక్టర్ ఈశ్వరరెడ్డి, ఆయన సతి శ్రీమతి...; డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, ఆయన శ్రీమతి శివమ్మ; డాక్టర్ రామచంద్రారెడ్డి, డాక్టర్ రఘురామిరెడ్డి, డాక్టర్ భల్లంపిండారెడ్డిగార్లు నెల్లూరు నుండి బదిలీ చేయబడ్డారు.

ఈశ్వరరెడ్డిగారి స్థానంలో హిందుపురం నుండి డాక్టర్ సత్యనారాయణ; రామచంద్రారెడ్డి స్థానంలో అనంతపురం నుండి డాక్టర్ ప్రభాకరరాజు, రఘురామిరెడ్డిగారి స్థానంలో డాక్టర్ సైదారావు, తిరుపతినుండి డాక్టర్ రంగయ్య నియమింపబడినారు. ఇక నెల్లూరులో స్థానికులు ఇద్దరు ముగ్గురే మిగిలినట్లున్నారు!

మద్రాసు పెండ్లి

అదృష్టవంతుడేగాదు, అఖండ ప్రజ్ఞాశాలి, స్వయంకృషితో ఉన్నతస్థితి వచ్చిన పారిశ్రామికవేత్త, నిరంతర సమాజసేవాపరాయణ వశీర్వాదపాత్రుడు, నెల్లూరు నగర శిరోభూషణమనదగిన 'అపోలో' మేనేజింగ్ డైరెక్టర్, సేవాశీలి శ్రీ పి. ఓబులరెడ్డి కుమారుడు; ఇండో నేషనల్ వనువున జపానులో శిక్షణపొందివచ్చిన బి కాం. పట్టభద్రుడు విజయకుమార్‌కు; చిత్తూరు వాసి, మద్రాసులోని పెద్దడాక్టర్లలో ఒకరైన శ్రీ ప్రతాప్ సి. రెడ్డి కుమార్తె ప్రీతకు 4 తేది ఉదయం మద్రాసు రాజేశ్వరి కళ్యాణ మండపంలో వివాహం వైభవోపేతంగా జరిగింది.

రెండు విందులు, రెండు వహాహాలు, నృత్య కథా కాలక్షేపాల ఆహారాలు కల్పించారు. పెండ్లికి వచ్చిన అతిముఖ్య ఆహ్వానితులలో ఆ అవరణం చాల లేదు; మనవాడివాడే!

రోటరీ రజతోత్సవం

నెల్లూరు రోటరీ క్లబ్బుకు పాతికేళ్ళు నిండాయి. 1952 లో అప్పటి జిల్లాకలెక్టరు శ్రీ ఎ. రామకృష్ణ అధ్యక్షతన ప్రారంభమైనంది సంస్థ. మొన్న 29 తేది కలర్ ఫుల్‌గా రజతోత్సవ సభ జరుపుకున్నది. ఈ సంవత్సరానికి ఎన్నికైన అధ్యక్షుడు శ్రీ రేబాల సుబ్బరామరెడ్డి అధ్యక్షతన ఆ సభలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 1952 లో గోపాలరెడ్డిగారుకూడా రోటరీలో చేరారట.

కలెక్టరు శ్రీ అర్జునరావు రజతోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. శ్రీ ఆర్. ఎల్. రెడ్డి సామూహిక సన్మానాలు చేశారు— కవులు దీపాల, మోపూర్తి, శివారెడ్డి ... న గీతాయుడు పండితారాధ్యుల గార్లే ఆవిష్కరించారు; 'సిక్'కు కూడా పైసలు ఇచ్చారు.

కొత్త కార్యవర్గాన్ని గోపాలరెడ్డిగారు ఇంస్టాల్ చేశారు. ఆ కార్యవర్గం ఇది-అధ్యక్షులు ఎం. వి. కృష్ణారెడ్డి; ఉపాధ్యక్షులు కె. వి. సుబ్బారెడ్డి, వి. వి. సుబ్బారెడ్డి; కార్యదర్శి శ్రీ ఎల్. వరదారెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీ ఎస్. నరసింహారావు, కోశాధికారి డాక్టర్ పి. సి. రెడ్డి.



నెల్లూరు రోటరీక్లబ్ రజతోత్సవ సభలో రోటరీ పిన్నులను బహుమానం అలంకరించుకుంటున్న అనరేరీ రాటేరియన్లు ఆర్. ఎల్. రెడ్డి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి.

సాంబమూర్తి, నటుడు గాడేపల్లి రామయ్య, 'మెయిల్' విలేఖరి పి. వి. సుబ్బారావు, వెన్నెలకంటి రాఘవయ్య, [illegible] అన్నపూర్ణమ్మ, డోనకేటి (ఎ. బి. ఎం. హాస్పిటల్) గార్లకు; వృద్ధకాంగ్రెసుయన్ డాక్టర్ రఘునాథనిగ్ తదితరులకు పైవంబెలు కప్పారు. తర్వాతమన 'రసిక' కావ్యం 'కల-కవిత'ను ఆర్. ఎల్. రెడ్డి ...

ఈ సభలోనే ముదరకెరెహా కేరళా ఉయ్యాలకి లాయరు శ్రీ వి. వి. రమణారెడ్డి రు. 250లు ఇచ్చారు; పల్లిపు మన్నెపల్లి మాదిరిగా వు కుటుంబానికి రోటరీ రు. 1,600 ఇచ్చింది.

అంతా బాగానే ఉంది; మరి ఈ పాతికేళ్ళ పండుగకు గుర్తుగా ఏదైనా సత్కార్యం చేస్తే ఇంకా బాగుండేదికదా!

—తరువాత 7 వ పేజీలో





నెల్లూరు రోటరీక్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు

ఎం. వి. కృష్ణారెడ్డి

ఎల్. వరదారెడ్డి

సంజీవరెడ్డి

[మొదటిపేజీకొనసాగింపు]

ధరకార్యక్రమాలు శీఘ్రగతిని అమలు జరిపే దిశలో అడుగులు వేయడానికి ప్రధాని ఇందిరాగాంధీ నిర్ణయించారు. ఇకపోతే పెద్ద ప్రస్తావన వచ్చింది. అధ్యక్ష నిర్ణయం విషయంలో ప్రజాభిప్రాయం ఏమిటో తెలుసుకోవడం విశ్వసించి. దాంతో సంజీవరెడ్డి ఒక్క ఉదుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. ఒక పక్క పెద్ద మార్పులు అనివార్యమైనట్లు ఊహాగానాలు బయలుదేరాయి. ఎవరు ఏ పదవికి వస్తారో, ఎవరు ఏ పదవి పోగొట్టుకుంటారో అని ఉత్కంఠ ప్రారంభమైంది. పిలవని పేరంటంగా శ్రీ గిరి కూడా రంగంలో దిగి, తానూ ఆశావహుడినేనని ప్రకటించుకున్నారు కాని, ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. అందరికీ అంగీకారమైన అభ్యర్థి సంజీవరెడ్డిగానే కన్పించారు. అందువల్ల ఆ పదవి ఆయనకు దక్కడం లాంఛనమేనని అనుకున్నారు. కాని, తాము కోరుకున్న పోస్టు ఇవ్వకపోతే అభ్యర్థిగానే సంజీవరెడ్డి రాష్ట్రపతి అవుతారు. మర్యాదకు రంగంమంది నిమ్మకిరుపించకుండా, ఆకర్షణీయమైన కోసం ప్రాంతాలు తుంచే, వదిలాయం ఏ విధంగా వుండి వుండేదో ఊహించలేము!

సంజీవరెడ్డిలాంటి వయోవృద్ధ రాజకీయ జీవులు, ఆదర్శవంతులు ఎవరూ లేదనుకుంటాను. మద్రాసు మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్రపతి పదవి వరకు; పిసిసి ప్రెసిడెంటు పదవిలాంటి అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షపదవి వరకు అన్ని పదవులను అనుభవించినవారే కాని సంజీవరెడ్డివలె పార్టీ పదవులు అయిన ఏనాడూ గర్వ హింపదేదు. అతడు గిరిగాడు పైఅంతస్తులోవుండి, పెద్ద పదవులు వచ్చిన వారు. సంజీవరెడ్డి అధ్యక్ష కాంగ్రెస్ వంటిదిగా రాజకీయ పితామహుడు ప్రాంతం వహించినవాడు. ఆంధ్రలో సంజీవరెడ్డి అన్ని విషయాల్లో అభిమానపాత్రులు. సమర్థ నైపుణ్యాలు. బెజవాడ గోపాలరెడ్డి గారు 1937 లోనే మంత్రి అయినవాడు; గవర్నరు పదవివరకు పైకి ఎక్కినవాడు. ఎవాదరహితుడు, సీతి బాయితనం పేరెన్నికగన్నవాడు. విశుద్ధపాలనకు ప్రతిరూపవాడు. రాష్ట్రపతి అభ్యర్థిత్వానికి ఆయన పేరే ఆలోచనకురాలేదు. అధికారంగా కంటే సీనియర్ పార్టీ మాంత్రేయుడు, వ్యవహారాయుడు ఆంధ్రలోలేదు. దేశంలో కూడా అటువంటి సమర్థుల సంఖ్య రాజకీయ నాయకులను ప్రేమించే లెక్కించవచ్చు. రాష్ట్రపతిత్వానికి అయనపేరూ వ్యక్తావనకు రాలేదు. వాళ్ళు కాంగ్రెస్ వాదులుకావచ్చు; కాని వారు పార్టీకు అతితంగా పరిగణించబడిన వారులు. వాళ్ళ పేర్లు ప్రస్తావనకు రాకుండా, సంజీవరెడ్డి గారిపేరే ప్రాముఖ్యం వహించడంలోనే, వారిలోలేని విశేషం ఈయనలో ఏదో వుందనుకోవాలి.

ఈ విశేషం ఇందిరాగాంధీ ప్రమోషన్ సంజీవరెడ్డి గుణమేమో? వీళ్ళిద్దరితో కాంగ్రెసు, దేశము అస్తవ్యస్తమైపోయిందో, ఆ ఎన్నిక తో సమన్వయస్థితి సయోధ్యకు వీలవుతుందా? పిల్లలేనేది అనాదు పొందరాదని వదలని సంజీవరెడ్డి పట్టుదలగా ఈ నాడు పొందగలుగుతున్నాడు; ఆ నాడు పొందలేకపోయిన ప్రాణేవాదులందరూ కూడా ఈనాడు పొందగలుగుతున్నారు. అది ఆయన పట్టుదల విజయం!

ఢిల్లీలేఖ

(వెన్ను కొనసాగింపు)

అలాంటి ఇద్దరు సర్వసంగపరిత్యాగులు రాష్ట్రపతి భవన్‌లో ఉండగా కళ్ళాపిచల్లడం, రాజకీయాయుధ ప్రయోగం పాతబడిపోయిన మాట నిజమే. అయినా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ ఎన్నో ఆటంకాలు అధిగమించారు. ఆమె ఎన్నో ఆటుపోట్లు తట్టుకున్నారు. ఇప్పటి పరిస్థితులు ఆమెకు అనుకూలంగా లేవు. ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాని మొట్టమొదటిసారిగా ప్రతిపక్షంగా సమర్థంగా పనిచేయగలిగిన కాంగ్రెస్ ప్రతిపక్షంగా సమర్థంగా పనిచేయలేకపోవడంతో ఇందిరాగాంధీ తేలిగ్గా బయటపడగలుగుతున్నారు! అనుభవ పూర్వకమేనేమో పార్లమెంటులో ఆమె మంత్రం వ్యవహారశైలి సత్ఫలాలు వేస్తున్నది. ప్రతిపక్షీయులు ఏమి మాట్లాడినా, ఏ ప్రశ్నలేసినా 'మీ పథకమ్ ఏ', 'ఆ నాటి ప్రభుత్వం', 'ఫలానా', 'నాటకాలు' ఈ 'నెగటివ్' ఎత్తిపొడుపు ధోరణిలోనే. మొదటి రోజుల్లో ఈ ఆనవాళ్ళు లేదు. ఇందిరా ప్రభుత్వాయుధాలు ఈనాటి ధోరణి ఎత్తులు తొలినాళ్ళలో లేదు. గాంధీగోళపు ఇందిరా రాజకీయాలను ఉపయోగించిన వారు ముందుచూపులేని చేతలవేళ ప్రవాహాలు రెండిని చేతల్లోగలిగిన జనసమూహారేనేది పర్యవసానమనుకోవచ్చు!

★

నెల్లూరుమచ్చట్లు

(6వపేజీతరువాయి)

చెన్నూరు చిత్రవధలో అరెస్టులు

చెన్నూరులో 24 తేది వెంకట్‌రెడ్డి రమణయ్య అనే గిరిజన్ని దిగ్బంధనలోనికి, తాళ్ళతో కట్టి వేసి, చిత్రవధ చేసిన వారికి సంబంధించి ఇప్పటికి 16 మంది అరెస్టయ్యారు. మొత్తం ముద్దాయిలసంఖ్య 22 అని, ఇంకా అరెస్టు కావల్సివుంది. వాళ్ళుకూడా ఎన్నో నేరాలతో దొరికిపోయివుండవచ్చు.

ఇప్పటికి అరెస్టయినవారు: కానంపూడి కృష్ణారెడ్డి చెన్నూరు రమణయ్య-విద్దన్న వేరంబాగికోలాన్నే చెనూరు గ్రామస్థులు తరిమి పట్టుకున్నారు; పోలీసులు అప్పగించారు. తర్వాత వరసింగ కృష్ణారెడ్డి, అల్లూరు రమణారెడ్డి, అల్లూరు శంకర రెడ్డి, ఉగ్గుమూడి శ్రీనివాసులురెడ్డి, ఎల్లసిరి వెంకురెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, అల్లూరు నారాయణరెడ్డి, అల్లూరు పిచ్చిరెడ్డి, అల్లూరు అలరామరెడ్డి, వి. వెంకయ్య, దండు బుజ్జానాయుడు, అల్లూరు బాబు రెడ్డి, ఇనమడుగు లక్ష్మణరెడ్డి, ఎర్రగుంట్ల రమణారెడ్డి.

తనపై ఈ రాత్రి దాడిచేసిన గ్రామస్థులు మూకుమ్మడిగా దాడిచేసారని పోలీసులకు ఫిర్యాదు చేసిన రమణయ్య రెండవ భార్య వెంకట సుబ్బమ్మను తిరుపతి రుయా ఆస్పత్రినుంచి చెన్నూరులో పీపుల్స్ పార్టీ క్లినిక్‌కు తరలించారు. ఆమె పరిస్థితి ఇప్పుడు మెరుగ్గా ఉందని, ప్రమాదం ఏమీలేదని తెలుస్తోంది.

కాగా, అరెస్టయిన నేపథ్యంలో దాడిలో కడపురు వెళ్ళిన పోలీసు పార్టీ పిర్యాదు తదితరులు 6 తేది చెన్నూరు పోలీసు విచారించవచ్చారు.

కంటతోలు పోయింది!

హైదర్ పుణ్యమా అని నిమిషం పట్టి పట్టక పోయింది. వ్యాపారమే పేర్చి ఫిలిప్స్ టీవీలు అద్దెకిస్తే రూ 40 వరకు వస్తుంది. అందుకే మామూలుగా దొరకడంలేదు.

కనుపర్తిపాడు

హైస్కూల్లు

తిరుమూర్తి ఫలితంపై గతవారం మేమందించిన మన్ననలు అధ్యాపకులు, గ్రామస్థులు మాత్రమే కాక విద్యార్థులు కూడా వ్యక్తం చేసారు. ఫలితం తీయడానికి కష్టపడిన గత యేడూ ఎంతో. ఈ ఫలితం చేదర్శకత్వంలో కారణంగా పిల్లలు చాలా తగ్గిపోయారు- ఎందుకిట్లా తగ్గిపోయారు? రెండేళ్ళ ఒకేపరిపాలన వల్ల దూరమైన విద్యార్థులు మిద్దు నుంచో?

ఏమైనప్పటికీ, గ్రామస్థులు - ఉపాధ్యాయులు, హెచ్.ఎం.లు-విద్యార్థులు పరిస్థితులను సరిచేసుకొని, రోషం తెచ్చుకొని, ఈసారి సెంటర్ పర్సంటేజీ సాధించడానికి కృతనిశ్చయులైనారట: దానికి తీసుకోవలసిన చర్యలను నిర్ణయించుకున్నారట. సంతోషం.

ఇదివరకటి 'జీరో' స్కూళ్ళు జిల్లాలో ఇంకెన్నున్నాయో తెలిస్తే బాగుండును!

సోమశిల సర్కిల్

సోమశిలకు ప్రత్యేక సర్కిల్‌ను ఏర్పాటుచేసింది ప్రభుత్వం. ఎస్. ఇ. గా శ్రీ ఎన్ భాస్కర్‌కి నియుక్తులయినారు.

ప్రాజెక్టుపని మొదలైనప్పుడు ఈ ప్రత్యేక ఏర్పాటు అవసరం. దీన్ని వ్యతిరేకించినవారి ప్రస్తావన మనకు వినబడదు; ప్రత్యేక సర్కిల్‌ఏర్పాటుచేసిన ప్రభుత్వాన్ని అభినందిద్దాం!

మరణాలు

ఒంగోలు బి. ఆర్. కాలేజి చరిత్రాధ్యాపకులు శ్రీ వెలగం రామారావు (61) 15 తేది గుడివాడలో మరణించారు. ఆయన 1958లో బి. ఆర్. కాలేజినుంచి వెళ్ళి గుడివాడ ఎ. ఎన్. ఆర్ కాలేజి చరిత్ర శాఖాధ్యక్షులుగా వెళ్ళారు. పోయిన సంవత్సరం అక్కడే రిటైరయ్యారు.

రామారావు మంచిలెక్చరరు. ఆనిపేరు. అయనకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు.

అంగరంగుల్ల ఫ్యాక్టరీ భాగస్థులు ముంసిపల్ మాజీ చైర్మన్ శ్రీ హైదర్ తమ్ముడు శ్రీ అబ్దుల్ హీం (40) వాహనము ప్రమాదంలో 6 తేది అకాల మరణానికి గురైనాడు. భార్య ముగ్గురు పిల్లలు వున్నారు. హీం ఫ్యాక్టరీ నిర్వహణలో అందరికీ ఆదర్శప్రాయుడు. అంతటి ప్రయోజకుడైన తమ్ముని కోల్పోయిన హైదర్ కుటుంబానికి మా సానుభూతి.

సర్వేపల్లికాల్వకు నీళ్ళు

సర్వేపల్లి, దానికి సంబంధించిన ఇతర కాల్వలకు ఆదివారం ఉదయం 10 గంటలకు పోలినాయుడుకి నీరు ఇవ్వనున్నట్లు 11 తేది శుక్రవారం నుంచి నీరు నిలిపివేస్తారట.

నెల్లూరు బజారు

మొలగొలుకు (వంకాయలు)	1020-00
.. (మామూలు)	960-00
బి. ఆర్. 20	875-00
2508	850-00
దొంగనంబర్లు	810-00

మొలగొలుకు రకం ఇది విశేషంగా వుండటంలేదు. కోవూరు కాలువలలో పుట్టి రూ 1000 ఆదాయం వస్తోందంటున్నారు.

WANTED

ACCOUNTANT CUM TYPIST

Apply to:
NEW TALKIES
NELLORE.
Tel: 50.

చెల్లవు

నెల్లూరు కాలువ సోమవారం ఉదయం 11 గంటలకు స్టూవర్టు రోడ్డు వంతెన వద్ద ఆ కాలువ ఒడ్డున ఒక మామూలుగా యాచకుడి శవం ఒకటి తేలుతూ కనిపించింది. 6-6-77 తేది రాత్రి పోయినాడు అప్పటి నుండి ఎవరూ ఆ శవాన్ని పట్టించుకోలేదు. వాస్తవానికి ఆ శవాన్ని ఎవరూ పట్టించుకోవలసిన అవసరం లేదు. ఎవరో ఒక అనామకుడు. అయితే ఆ శవాన్ని ఎవరో ఒకరు పట్టించుకోవలసిన అవసరం ఉంది. ఆ శవం ఎవరిదో కాదు. మన సమాజానిది. మన సమాజంలోని ఒక వ్యక్తి అనాథగా మరణించాడు. ఆ మరణానికి మన సమాజం బాధ్యత వహించాలి. ఆ బాధ్యత నుంచి తప్పుకోవడానికి వీలులేదు. ఆ శవాన్ని పట్టించుకోవలసిన అవసరం ఉంది. ఆ శవం ఎవరిదో కాదు. మన సమాజానిది. మన సమాజంలోని ఒక వ్యక్తి అనాథగా మరణించాడు. ఆ మరణానికి మన సమాజం బాధ్యత వహించాలి. ఆ బాధ్యత నుంచి తప్పుకోవడానికి వీలులేదు.

నున్నా జయలక్ష్మమ్మ

టీచరు కావాలె

ఉదయం, సాయంత్రం రోజుకు రెండు సార్లు స్తోత్రపాఠాలు చేసే పద్ధతి చక్కగా ట్యూషన్ చెప్పగలిగిన జీవకు కాలేజు ఒంటి మూడుఫారము మధ్యవున్న పిల్లలకు చెప్పాలి. వివరాలకు ఈక్రింది అడ్రసుకు వ్రాయవచ్చును.

బాక్సు నెం. 261
C/o జిల్లా కార్యాలయం
నెల్లూరు

నెల్లూరుజిల్లా జడ్జిగారి కోర్టులో
O. P. No 92 of 1977

షి. ప్రభావతిబాయమ్మ —పిటిషనరు.
1. వి. వెంకయ్యాచారి గ్, 2 వి. పార్వతి బాయమ్మ —రెస్పాండెంట్లు.

జనరల్ నోటీసు

పైన వ్రాయబడిన పిటిషనరు ప్రభావతిబాయమ్మ వి. కృష్ణమోహనాచారి గుంటకు ప్రభావతిబాయమ్మ తీసుకొనుటకంటే ముందు ఆస్తిని విక్రయించుటకై ఉత్తర్వులను కోరుతూ పిటిషన్ పెట్టుకొనియున్నది.

ఎవరైనను అభ్యంతరమున్న యెడల 6-8-77 తేది ఉదయం 11 గంటలకు హైకోర్టును వారయి తెలుపుకొనవలసి ది. లేదయెడల ఏకపక్షమున విచారించి తీర్పు యివ్వబడును

— మెంగిని వీరాస్వామాచార్యులు,
—వి. శ్రీనివాసులురెడ్డి.
పిటిషనర్లతరపు అడ్వకేట్లు

25.7.77 తేది
సోమవారం రాత్రి
నెల్లూరు టౌన్ హాలులో

శ్రీకృష్ణ
తులాభారం

గానకోకిల వి. రత్నకుమార్
శ్రీకృష్ణుడుగా కలియుగదైవమైన
మధుర గాయకుడు బుల్లా సుబ్బా
హార్మోనిస్టు; వనసంతకుడుగా ఆకి
దాసు కోటేశ్వరరావు (సినీ నే);
నృత్యరూపాలతో అందాల సినీతార
జయసుధ మొ॥ వదుగు నటుల
కూచిపూడి నృత్యాలతో గొప్ప పౌరాణిక
నాటక ప్రదర్శన.

ప్రెస్టీజ్
ప్రెషర్ కుక్కర్‌లు



బాబు ఎలక్ట్రానిక్స్
కావుబిడి - నెల్లూరు
ఫోన్ : 1212

జనరల్ నోటీసు

నెల్లూరుటపాకు పాతూరివారివీధి, పోకూరివారిసందు కావురస్తులు మద్దిగ వెంకయ్యాచారి కుమారుడు రంగాచారి గారు యిచ్చిన సంతాయిషిచిట్టి తెలువు నదియేమనగా:-

నెల్లూరు టపాకు పాతూరివారివీధిలో 13/3/6, డోరునెంబరు, 11630 ఆస్తి మెంటు నంబరుగల 3 అంకణముల విస్తీర్ణము యిల్లు 3 ఇరుకణముల కిళ్ళికోటు పెంకు కట్టుయిల్లుగల యిల్లు గోగా చుండి తుల శ్యామ్ ప్రసిద్ధిచిత్రము వీలునామా ద్వారా మాకక్షిదారైన వడ్డిగరంగా చెట్టిగారి పూర్తిహక్కులతో చెందియున్నది: మారు యింటినిగురించి మాకక్షిదారికి శ్రయితగుచ్చోకియెలాటి హక్కులేదు. కాని నెల్లూరుటపాకు పాతూరివారివీధి రావు గారిపుత్రుడు వడ్డిగ హనుమద్దాచెట్టి దురుద్దేశ్యముతో బ్రహ్మనముగా సదరు యింటిని వరాదీరమనుయింటికు వ్రయత్నించుచున్నట్టు తెలియుచున్నది. అట్టు వంటి నముచేయుటకు సదరు హనుమద్దాచెట్టికి యిలాటి హక్కులేదు. అలా ఎవరైనా కొనుగోలు చేసినయెడల సదరు క్రయములు చెల్లనేరవు. మా కక్షిదారుని ఇబ్బందిగలచానని అందితముగ తెలుపడ మైనది.

ఇట్లు
కె. శంకరరెడ్డి - అడ్వకేటు.

నెల్లూరు సబార్డినేటు జడ్జిగారికోర్టులో
O P, No. 67 of 77

బుక్కరాజు ఈశ్వరయ్య —పిటిషనరు
బుక్కరాజు చిన్నమ్మ —రెస్పాండెంటు

నోటీసు

బుక్కరాజు చిన్నమ్మకు:—

పైనెంబరున పిటిషనరు విడాకులను కోరుతూ పిటిషను దాఖలుచేసియున్నాడు. రెస్పాండెంటుకు నోటీసు ముద్రణ 5-8-77 తేదికి వాయిదా వేయబడినది. సదరు వాయిదాతేదిన మీరు కోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై సిగల అభ్యంతరాలు తెలుపుకొనవలయును. లేదో మీపరోక్షముగా విచారణము జరుపబడును.

—పి. ఇమ్మానియేలురెడ్డి, అడ్వకేటు

అనంతపురం సబ్‌జడ్జి కోర్టులో
S. C. I. of 63 E. P. 20 of 73
గొంది పుల్లమ్మ ఆను తమ్మరం-వి. ప్లా.
గొల్లపల్లి తిరువతమ్మ వగైరా
-జడ్జిమెంటు డెట్టార్సు
వరిపిలేరు-బ్రగామం, అనంతపురం తాలూకా
-వేలంనోటీసు-

పై నెంబరు ఆస్తులకు ప్రతివాదుల తాలూకు షెడ్యూలు దాఖలా ఆస్తులను పై కోర్టువారు తే 29-7-77 ది పగలు 11 గంటలు గారుడుకు వేలం వేయుదురు. కావలసినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు
అనంతపురం తా॥ గొందిమరిగ్రామంలోని భూముల వివరం:
1) సర్వే దుష్పలి S. No 67
ఎ. 17-26 సెంట్లు.
2) సర్వే దుష్పలి S. No 68
ఎ 17-64 సెంట్లు.
పిటిషైతి ఎ. 11-63 సెంట్లు (½ భాగం) 14.707 హెక్టార్లు.
టి. కోదండరామరావు,
వాది అడ్వకేటు.

కనిగిరి డి. ము. కోర్టులో
కాలెరి సబుకోర్టు ప్లాను 197/1969
ఇ. ఎ. 30/1977

1) గాడంశెట్టి సాయిబాబా 2) ఆ సాయి రామయ్య 3) ఆ సాయి [illegible] 4) ఆ. సాయి లక్ష్మినరసమ్మ 5) [illegible] to 5 [illegible] 6) [illegible] 7) ఆ శేషమ్మ -పిటిషనర్లు బోయిడి వెంకటయ్య -రెస్పాండెంటు

రెస్పాండెంటుకు యిందువల్ల తెలుపడమేమనగా ఈ నెంబరులో [illegible] వాదియయిన గాడంశెట్టి సాయిశెట్టి పిటిషనర్లను వారసులుగా [illegible] వారిని యీ [illegible] 2 to 8 (వాదులుగా) [illegible] పెట్టియున్నారు. [illegible] యిందువిషయమై మీ కేమయినా [illegible] తే 14-7-1977 ది పగలు 11 గంటలకు యీ కోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలయును. లేనియెడల మిమ్ము [illegible] చేసి తీర్మానించబడును. వాయిదా 14-7-77
-ఎస్. సత్యనారాయణగారు
పిటిషనర్ల వకీలు

కావలి డి. ము. కోర్టులో
O S 51/1974 E P 89/76
[illegible] వగైరాలు -వాదులు
మెరుగు పార్వతమ్మ -ప్రతివాది

యీ నెంబరులో యిందు క్రింద వివరింపబడిన స్థిరాస్తిని యీ కోర్టువారి యెదుట తే 1-8-77ది పగలు 11 గంటలకు వేలం వేయబడును. పాటదారులు హాజరై యీ పాటలు పెట్టుకొనవచ్చును.

షెడ్యూలు: కావలి గ్రామం II [illegible] 11-3. [illegible] కాళీస్థలముకు హద్దులు: [తూ] రోడ్డు [ప] [illegible] కొండయ్య ఆవరణం [ద] [illegible] వెంకటసుబ్బారెడ్డి, మోడుగ సుబ్బారెడ్డి గార్ల ఆవరణం [ఉ] [illegible] కొండయ్య ఆవరణం యీ హద్దుల లోని స్థలం మొత్తం 27 అంకణములు శేక 180.90 చ. మీ. గల స్థలమున్నూ యిందు లో వుండుచున్న [illegible] మొత్తం 2¾ అంకణములు శేక 16.75 చ. మీ. గలది పూరిపాక మొత్తం 2¾ అంకణములు శేక 16.75 చ. మీ. గలది [illegible] హక్కు గలది వాది క్రయం రూ. 4000, [illegible] రూ. 5000 ఇంకోర్టువారి ఖరీదు రు. 4500.
—బి. వి. శేషగిరిరావు,
వాది అడ్వకేటు

ఎద్దుబండి రూపమే మారిపోబోతుంది!

(4వ పేజి తరువాయి)

ద్వారా 2 కోట్ల 80 లక్షల హార్స్‌పవర్ శక్తి లభిస్తుంది. అదనా వ్యవసాయరంగంలో వినియోగపడే శక్తిలో ఇది మూడింట రెండు వంతులన్నమాట.

రెండు కోట్ల మందికి జీవనాధారం

మన దేశంలో ఎద్దులపైన, ఎద్దుబండ్లపైన 3000 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టబడినట్లు అంచనా వేయబడింది. ప్రతియేటా దీనిద్వారా 1000 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నట్లు సుమారు 2 కోట్ల మంది దీనిపై ఆధారపడి జీవిస్తున్నట్లూ అంచనా వేయబడింది.

అంతేగాక గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణ ప్రాంతాలకు రవాణాకు ఇప్పటికీ ఎద్దులే ప్రధానమైనపాత్ర వహిస్తున్నాయి. అందుచేతనే గ్రామీణ ఆర్థిక వికాసానికై ఎద్దులబండ్ల నిర్మాణ విధానంలో మార్పు తీసుకొనివచ్చి ఎద్దుల శ్రమను తగ్గించి, ప్రతి బండిమీద ఇప్పటికంటె ఎక్కువగా సరుకును రవాణాచేయుటకు తగిన ప్రయత్నం జరుగుతున్నది [illegible].

శతాబ్దాల తరబడి కాలపరీక్షకు నిలిచి, వ్యవసాయదారులకు ముఖ్య సాధనంగా వుండే ఎద్దుబండి, అనేక శతాబ్దాలవరకూ కొనసాగుతు వచ్చినదనడంలో సందేహం [illegible]. అయితే యిప్పటి బండి నమూనా ఎద్దుల శక్తి ఎక్కువగా వినియోగ [illegible] అందుచేతనే ఈ నమూనాను [illegible] మార్చితే అంతమంచిది.

ప్రస్తుతం ఎద్దుమెడపై ఎంతోబరువు [illegible] అంతేగాక బండి [illegible] ఎద్దుకు హాని కలుగజేసే [illegible] ఎద్దుమెడపై చర్మం దెబ్బతిని, [illegible] ఎద్దు తన శక్తి నికోల్పోయేటట్లు చేస్తుంది. అనేక బండ్ల [illegible] ప్రకారం బండి నిలిచివున్నపుడు ఎద్దుల మెడపై 50 నుండి 100 కిలోగ్రాముల బరువు మోయవలసివున్నదని తేలింది. ఇక బండిని లాగేటప్పుడు రోడ్డ [illegible] బండిపైవేసిన బరువునుబట్టి [illegible] ఎద్దుల మెడపై చర్మం దెబ్బతిని, పుండు [illegible] ఏర్పడుతుంది. [illegible] రైతుకు ఎద్దు ఆర్థికంగా [illegible] నష్టపోవడమౌతుంది. అంతేకాక, బరువులో వల్ల [illegible] మొత్తంలో ఎద్దుల [illegible] "బ్రేక్" గా ఉపయోగించడం కూడా [illegible]. ఇది ఎద్దుల్ని హింసకు గురిచేయడమే!

రోడ్లకు హానికరం

ఇక రెండెడ్లబండి చక్రాలను అమర్చిన [illegible] రోడ్లు ఉపరితలాన్ని కోసి లోతు [illegible] అందుచేతనే రోడ్లు త్వరితంగా దెబ్బతింటాయి. మోటారు వాహనాలకంటె ఎద్దుబండ్లద్వారా రోడ్లకు 10 రెట్ల నష్టం కలుగుతున్నట్లు అంచనా వేయబడింది.

కొత్తనమూనాకు తీసుకొనవలసిన చర్యలు

(ఎ) బండిపై ఇప్పటికంటె ఎక్కువ బరువు వేయగలగాలి.

(బి) ఎద్దుల శ్రమ ఎక్కువ కాకుండాను, మెడ దగ్గరనిర్ణీత [illegible] మాత్రం కలుగకుండా బండి నమూనాను మార్చాలి.

(సి) బండి భాగాలకు, రోడ్లకు నష్టం కలుగకుండా నడిచేటట్లు భాగాలను అమర్చాలి. ఈ మార్పువల్ల ఇప్పుడు వచ్చే సాలుసరి ఆదాయం 1000 కోట్ల రూపాయలకు అదనంగా 2000 కోట్ల రూపాయలను పెంచగలుగుతుంది. పశువులకు 'హింస' తగ్గుటయేగాక అవి దీర్ఘకాలంవరకూ పని చేయగలుగుతాయి, దీంతోబాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

నమూనా మార్పుకై జరిగిన కృషి

ఇదివరలో ఎద్దుల శ్రమను తగ్గించుటకు [illegible] రోడ్లకు చక్రాలద్వారా కలిగే నష్టాన్ని తగ్గించుటకే నమూనా మార్పు ప్రయత్నాలు జరిగాయి. ఈవిషయంలో డనలప్ ఇండియా కంపెనీవారిచే విశేషమైన కృషిజరిగింది. ఇనుపపట్టాల చక్రాలకు బదులుగా రోలర్ బేరింగ్స్ అమర్చిన చక్రాలను బండికి అమర్చుటచే ఇదివరలో ఎద్దులు లాగే మూడింతల టన్నుల బదులుగా 2½ టన్నులవరకూ సులభంగా లాగగలిగాయి. తేలిక చట్రం, హబ్, ఇరుసు వీటిలోకూడా మార్పుచేయబడింది. ఈవిధంగా 5 లక్షల బండ్లు ప్రవేశపెట్టబడినాయి.

ఈ కృషిలో నిమగ్నమైన వివిధసంస్థలు

డనలప్ ఇండియా సంస్థగాక, బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఐ. ఐ. టి. - మద్రాసు, పి. యస్. జి. కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, కోయంబత్తూరు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగుళూరు, జ్యూట్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ మొదలైన సంస్థలు ఈ నమూనా రూపకల్పనలో నిమగ్నమైవున్నాయి.

అనేక దృక్కోణాలనుండి నమూనా మార్పుకై కృషిచేస్తున్నా, ప్రధానంగా ఎద్దుల శ్రమను తగ్గించడం, వాటిమెడపై బరువు [illegible] పరిస్థితులకనుగుణంగా మూతన చక్రాల్ని అమర్చడం, [illegible] గ్రామాలలో బండ్లను తయారుచేసే పనివాళ్ళే సులభంగా కొత్త నమూనాలననుసరించి బండి భాగాలను తయారుచేయుటకు వీలైన సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడం, సులభంగా బండిని ఆపుచేయడానికి 'బ్రేక్' పద్ధతిని ప్రవేశపెట్టడం, [illegible] భౌగోళిక పరిస్థితులకు అనువైన బండ్లను తయారుచేయుట [illegible] కొనసాగిస్తున్నాయి.

క్రీ. శ. 2000 నాటికి మనకు 8 కోట్ల ఎద్దుబండ్లు కావలసివుంటుందని అంచనా. ఈ బళ్లు ఆధునిక పద్ధతిలో తయారైనచో, ఎద్దుల శక్తి వ్యర్థం కాకుండా [illegible] చేయవచ్చును. ★

గురజాడ

(4వ పేజి తరువాయి)

లను అప్పారావుగారు 1897లో కన్యాశుల్కాన్ని ప్రకటించినప్పుడు గ్రంథంలో చేర్చలేదు. అవసరాల సూర్యారావు అప్పారావుగారి 'మాటాదుంకి' నవుటలో చేర్చారు. కొంతభాగం [illegible] ఆ సంస్కృత ముద్రణలోనూ అనువాదం లోనూ తప్పులు దొర్లడంచేత శ్రీ బుర్రా వెంకటరమణయ్యగారిచేత పరిష్కరింపచేసి [illegible] వ్యాఖ్యానం [illegible] ప్రయోజనాలకోసం చేర్చారు.

ప్రస్తావన-చివర 5 సంగ్రహశ్లోకాలు ఉన్నాయి. వీటిని అవసరాల అనువదించలేదు. చివర రెండు శ్లోకాలూ అందులో ఆఖరి శ్లోకం రెండో పాదం చాలా ముఖ్యమైనది.

ఆంధ్రదేశ సంఘటనాదక
మహాశ్లేష నాటకరాజం
ఆగ్రాంధికి మాంధ్రభాషా మహా
రాయ సత్కావబుద్ధయే
కన్యాశుల్క ప్రహసన మ
గార్ధీ దూషకం మహా
వ్యాసవంశ జగన్నాథ స
హాయ్యాపదికా వయమ్

"(ఆంధ్రాంగ్ల నేత్త అయిన అప్పారావు) అంగ్లనాటక పద్ధతిని తెలుగులో ప్రవేశపెట్టి సులభగ్రాహ్యంగా ఉండుటకై వ్యావహారికాంధ్రాన్ని గ్రహించి గొప్ప దూషకమైన కన్యాశుల్కమనే ప్రహసనాన్ని రచించాడు. ఈయనకు వ్యాస వంశంలోని జగన్నాథం సహాయం చేశాడు." అని బుడుసువారి అనువాదం.

ఎవరీ వ్యాసాజగన్నాథం? అప్పారావు గారికి ఏంసహాయంచేశాడు? ఎంతచేశాడు? ప్రథమ ప్రదర్శన నాడు నాంది ప్రస్తావనలలో వల్లిగా చెప్పవలసినంత సహాయమే చేసి ఉండాలి. అయితే అప్పారావుగారి మొదటి పీఠికలో వ్యాసా జగన్నాథాన్ని ఎందుకు పేర్కొనలేదు? అది పెద్దప్రశ్నే!

అప్పారావుగారు సహాయంతీసుకొనారంటే వ్యాసాజగన్నాథం వారికి చాలా సన్నిహితుడూ మిత్రుడూ అయి ఉండాలి. 'గురజాడ సమకాలికులు' అనే వ్యాసంలో వసంతరావు బ్రహ్మాజీరావుగారు అప్పారావుగారి సమకాలికులను ఈ విధంగా విభజించవచ్చు అని 9 వర్గాలిచ్చారు.

1) విజయనగరం మహారాజులు రాణులు.
2) బొబ్బిలిమహారాజు సమకాలికులు.
3) ఉపాధ్యాయులు ఇతర మహనీయులు.
4) ఆనంద గజపతి మహారాజ వారి ఆస్థానపండితులు, సహోపాధ్యాయులు
5) శాసనపరిశోధకులు.
6) నటులు గాయకులు.
7) ఆంగ్లేయ భాషాకోవిదులు
8) వ్యవహారిక భాషావాదులు
గ్రాంథిక భాషావాదులు.
9) ఇతరమిత్రులు.

ఈ తొమ్మిదిరకాల సమకాలికులలో చాలామంది గురించి బ్రహ్మాజీరావుగారు కొంత వివులంగా కొంత సంగ్రహంగా చెప్పారుగాని వాళ్ళలో వ్యాసా జగన్నాథం పేరైనాలేదు. మహాకవి శ్రీశ్రీ సంపుటం చివర అవసరాల సూర్యారావు కొందరు సమకాలికుల నంగ్రహపరిచయాలు రాశారు. అందులోనూ వ్యాసాజగన్నాథం పేరులేదు. కె. వి. రమణారెడ్డిగారి మహోదయం చివర సూచికలోనూ ఈపేరులేదు.

మొదటి కన్యాశుల్కం రచనలోనూ ప్రదర్శనలోనూ వ్యాసా జగన్నాథం సహాయం చేశాడు ప్రదర్శనలో సహాయంచేస్తే ప్రస్తావనలో చెప్పాలా? రచనలో నలహాలు మాత్రమే ఇచ్చాడా? ఆ మాత్రం దానికి అనంద గజపతి సమక్షంలో ఆ సంగతి ప్రకటించాలా? ముఖ్యమైనగారూ, మేదేపల్లి వారూ తొలి ప్రదర్శననాడు చెప్పిన ఈ సహాయం సంగతి మరో ఆయిదేళ్ళకి పుస్తకం అచ్చువరుతున్నప్పుడు మరచిపోయారా? భావిపరిశోధనవల్ల తప్ప వాస్తవం ఏమిటో తేలదు.

ఏది ఏమైనా, గురజాడ సాహిత్యాన్ని నిత్యం పరిశీలనం, అధ్యయనంచేయాలి. అటువంటియోగం అందరి సాహిత్యాలకు ఉండదు. అందుకే గురజాడ చిరస్మరణీయులు ★

జమీన్‌రైతు తొలిసంపుటాలలో....

(4వ పేజి తరువాయి)

రిం పేదియు లేదు. కల్పింపబడిన ఆశలు, కాపింపబడిన వాగ్దానములు పాలించబడుట ఎప్పుడు రైతులిద్దరు. ఇక సంస్థానమునకు ఏదేయుక్తి యుండి అనుభవించు దుర్బలస్థితి కల్పించుము. [illegible] గనుక నానటికీ తమని పెరుగుల కదలింపక అనుభవించి 'మీరు మనుష్యులుకారు.' అనిన 'తరాస్తు' అని వరకముననుభవించు చున్న నద్యస్తునకు రైతు (సంస్థానము వారి అభిప్రాయముగా మాత్రము ది[illegible]) జబరదస్తులు జులుములు తప్పవవా? లేదో ఈ లంచెలిచెల ఆశయేల? ఇక ప్రారంభించిన సత్య సమరమున పూర్ణ విశ్వాసముతో ప్రవేశించి కృతకృత్యులగుట రైతుల కనీసధర్మము.

స్వల్పకాలముయొక్కటేగూర ప్రతిదేశము ప్రతిజాతి ఎంతో త్యాగముచేసియున్నది. సంయుక్తరాష్ట్రముల యందు మనతోడి కిసానులు జమీందారులచే అనుభవించు యాతనల వలెనే మనరైతుసోదరులకు కొంతపూరణ. వారపడు హింసలు మద్రాసు కొన్ని నెలలలో ప్రకటించియున్నాము. నిరంకుశతను గర్హించుచు ప్రజాభిప్రాయము సర్వతోముఖముగా వ్యాపించుచున్న ఈ దినాలలో మాకు కొంత సహాయము లభించినట్లు. ఇక ఊరకు లేచియు నేతయే రైతులు తమకష్టములను నివారించుకొనుటకు తీవ్రప్రయత్నములు గావింపవలసియున్నది.

వెస్టెంబరు మొదటివారమున వెంకటగిరిలో జరుగనున్న నభలు నిరోధించుటకు ప్రభువులు గట్టిప్రయత్నములు చేయుచున్నట్లు మరియొక విశేషము మాయమునకు తెలియుచున్నది. లేఖయందిట్లున్నది-

"ఈ నెల 24 తేదీన వెంకటగిరి మహారాజాగారు నగరులో ఎస్టేటు ఉద్యోగస్థుల నందరిని సమావేశపరచిరి. శ్రీ కుమార రాజాగారు కూడ ఆ సభనలంకరించినట్లు తెలియుచున్నది. సంస్థానమురైతులు ఎవ్వరుగాని రాబోవు వెంకటగిరి సభలకు హాజరు కాకుండునట్లు ప్రచారముచేయవలసినదిగా దివానుగారు తహసీల్దార్లకు కఠినముగా ఉత్తర్వులు చేసిరట! శ్రీ కుమారరాజాగారు దివానుగారు ఈ విషయమై చాలావట్టుదలతో నున్నారట."

అవును. తమ పట్టణముననే తాము పెంచిన వృక్షచాయక్రిందనే ఈ ఉద్యమ పుట్టుట వారెట్లు సహింపగలరు? అందుకే నుకొను చందవలెను సభల ప్రారంభించుట! వారిని మంధబాగ్రత్త పడుట ప్రశంసనీయము. మొదటనే ఇద్దరు రెడ్డి ప్రముఖులను పంపి సభను నాయుడుపేటకు మార్చింద యత్నించి విఫలయత్నులైరి. ఇక వీరుచేయదగినది రైతులను సభకు వెళ్ళకుండుటయే. రాదలచు కొన్నవారు ఈ కాటయాకు శడ్డయేమి వరగెత్తిపోతారు. సభకు రాని రైతులు ముందుకార్యమును యేమి సాగింపగలరు? వీరిని నమ్ముకొని రైతుసంఘము ఆంధ్ర [illegible] ఎట్లు జరుపగలరు? ఈ పరిశ ఆటు సంస్థానప్రతికూలగాని, ఇటు రైతుసంఘప్రతికూలగాని నెరవేర్చగలదు. రైతు ఆశీర్వాదముతో ప్రారంభింపబడిన ఉద్యమ హృదయంకైన ఈప్రయత్నమునకు కష్టము లావల జయము చేకూరకతప్పదు. అంతకు ఈ వృథా ప్రయత్నములు కుమారరాజాగారి బండనయాత్రను భగ్నముగావించనేమో!"

-ఈ కొనమెరుపు బాగుంది. ★

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు 25-00
6 మాసములకు	రు 13-00
విడిప్రతి	రు 00-50

సినిమాపరిశ్రమ దివాలాతీసే పరిస్థితి!

10 లక్షలతో తీసినచిత్రం కనీసం 84 లక్షలైనా వసూలుచేయనిదే నిర్మాతకు అసలుగిట్టుబాటుకాదు!

సినిమా పరిశ్రమకు ఉన్నట్టుండి పెద్ద జబ్బు చేసింది. ఇక తిరిగి కోలుకోగలదా, లేక బట్టకట్టగలదా—అనే సందేహం కల్గించేటి పెద్దజబ్బే చేసింది. నిజానికి సినిమాపరిశ్రమ ఒకప్పుడు ఉత్పాదకపా మంచం పట్టడం రివాజే. కానీ ఈసారి వ్యాధి కాస్త శ్రేష్ఠాయిలో ఉండినగనక మనుగడకే ప్రమాదం ఏర్పడేట్టు కనిపిస్తూంది.

జనతాప్రభుత్వం సినిమా పరిశ్రమకు మేలు చేయగలదని అందరూ ఆశించారు. ప్రారంభంలో అట్లానే ఉండిందికూడా! ఎమర్జెన్సీ రోజుల్లో 'శుక్లా'దార్యాల వారు విధించిన అనువకాని బంధనాలను జనతా ప్రభుత్వం సడలింపజేయడంతో అందరూ సంతోషించారు, సంబరపడ్డారు. అతే ఇంతలోనే జనతాప్రభుత్వం సినిమాల మీద విపరీతంగా ఎక్సైజ్ సుంకం విధించింది. అది పరిశ్రమకు దావదెబ్బ అయి కూర్చొంది. జనతా బడ్జెటుతో సినిమా పరిశ్రమ మున్నెన్నడూ ఎరుగని తీవ్ర సంక్షోభంలో పడిపోయింది; జీవన్మరణాల మధ్య కొట్టుమిట్టాడుతూంది.

ఈ విపత్కర పరిస్థితిని ప్రజలకు తెలియజేయడానికి సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛేంబర్ వారు ఇటీవల ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన చివర వారు "మా భవిష్యత్తు ప్రభుత్వం దయాదాక్షిణ్యాలమీద ఆధారపడివుంది"— అంటూ దీనంగా తమ పరిస్థితిని వెల్లడించుకున్నారు. ఆ ప్రకటనలో వారు తెలియజేసిన కొన్ని లెక్కపక్కలు పరిశీలిస్తే సినిమా పరిశ్రమ స్వరూపస్వభావాలు చాలావరకు మనకు తేటతెల్లమవుతాయి.

ఇటీవల 'వసూళ్ళు'కూడా పబ్లిసిటీలో ఒక భాగమయ్యాయి. ఫలానా చిత్రం మొదటివారంలో ఇన్ని లక్షల వసూలు

సినిమా తీయాలనుకొంటున్నారా?— ఈ లెక్కపక్కలు చూడండి!

చేసింది- అని ప్రకటించుకోవడం ఒక గొప్ప ప్రచారంగా చెలామణీ అవుతూంది. చిత్రం జయాపజయాలకు ఇదొక బరామీటరుగా చెప్పుకొంటుంటారు. ఆ 'వసూళ్ల' కథా కమామీషు ఇదిగో చూడండి—

ఒకచిత్రం బాక్సాఫీసువద్ద వసూలయ్యే ప్రతి రు 100 లు ఏ విధంగా ఎవరెవరికి చెందుతాయో గమనించండి - వినోదపు పన్ను రు 50 లు— అంటే సరిగ్గా సగం అన్నమాట— గుంజుకొంటుంది ప్రభుత్వం. తర్వాత ప్రదర్శకులు— అంటే సినిమాహాళ్ల వారివంతు: రు. 25 లు. అక్కడికి ముప్పాతిక భాగం పోతుంది. తర్వాత డిస్ట్రిబ్యూటరు వస్తాడు; రు. 5 లు లాక్కొనిపోతాడు. ప్రింట్లు, పబ్లిసిటీకి రు 6-52 పైసలవుతుంది. అప్పులవాళ్లు- తెచ్చివుంటాడు నిర్మాత. అసలు సినిమా నిర్మాణంలో సగానికిసగం పెట్టుబడి ఈ అప్పులమీద ఆధారపడే జరుగుతుంది. గడ్డు తీరిపోయే వడ్డీకు మార్వాడీలవద్ద చెట్టియార్లవద్దా అప్పులు తెచ్చి చిత్రనిర్మాణం పూర్తిచేస్తుంటారు. ఆ బాకీలమీద వడ్డీకిగాను రు 1-80 లు పోతుంది. ఇవన్నీపోగా నిర్మాతకు మిగిలేది రు 13-18 పైసలు అంటే సినిమాహాలు వద్ద వసూలయ్యే ప్రతి రు 100 లకు నిర్మాతకు అందేది రు 13-18 పైసలన్నమాట! ఈ దామాషా ప్రకారం ఒక చిత్ర నిర్మాణానికి అయ్యేఖర్చులో నిర్మాతకు మిగిలేది ఎంతనో మనం ఊహించుకోవచ్చు.

ఒక సినిమా తీయడానికి నిర్మాత 10 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాడని అనుకొందాం. అతనికి—లాభాలమాట దేవుడెరుగు—కనీసం పెట్టుబడి అయినా క్షేమంగా తిరిగి రావాలంటే ఆ చిత్రం మొత్తం 76 లక్షలు వసూలు చెయ్యాలి. ఆ 76 లక్షల్లో వినోదపుపన్ను 38లక్షలు ముందే ప్రభుత్వం మింగేస్తుంది. ప్రదర్శకుల భాగం 19 లక్షలు; డిస్ట్రిబ్యూటర్ల కమీషను 3 లక్షలా 80 వేలు; ప్రింట్లు పబ్లిసిటీ 4 లక్షలా 20 వేలు; బాకీకు చెల్లించాల్సిన వడ్డీలు లక్ష. ఇవన్నీపోగా నిర్మాతకు 10 లక్షలు మిగుల్తాయి.

ఈ పరిస్థితులలో కేంద్రప్రభుత్వం కొత్తగా విధించిన ఎక్సైజ్ డ్యూటీ వల్ల సినిమాపరిశ్రమ తీవ్రసంక్షోభంలో పడిపోయిందని నిర్మాతలు తలలుపట్టుకకూరుంటున్నారు. పైన ఉదహరించినట్లు 10లక్షల రూపాయల పెట్టుబడితో నిర్మించిన చిత్రానికి ఇప్పటి ఎక్సైజ్ సుంకం లక్షరూపాయలు పడుతుంది. ఆ లక్షరూపాయలు సినిమామీద రావాలంటే అది అదనంగా 8లక్షల రూపాయలు వసూలుచేయాల్సి ఉంటుంది. మార్కెట్లోని ఇతరవస్తువులైతే ఈ ఎక్సైజ్ డ్యూటీ కొనుగోలుదారుమీదికి పోతుంది. కానీ సినిమాపరిశ్రమలో అట్లా కుదరదు. ఆ పన్ను చెల్లించాలంటే సినిమాఅదనంగా వసూలు చెయ్యాల్సిందే తప్ప మార్గాంతరం లేదు. అంటే 10 లక్షల పెట్టుబడితో తీసినచిత్రం బాక్సాఫీసువద్ద 84 లక్షలు వసూలు చెయ్యందే నిర్మాతకు అసలు రాదు.

అతే మన సినిమాలు అంత వసూళ్లు చేస్తున్నాయా అన్నది ప్రశ్న. ఇటీవల చూడండి-ఏ తెలుగుసినిమాకూడా వారం, రెండు వారాలు మించి ఆడలేకపోతున్నాయి. నెలకు ఏ నాలుగైదు చిత్రాలో విడుదలవుతున్నాయి; వెనుతిరగకముందే క్షేమంగా ఇల్లు చేరుకొంటున్నాయి. మరి ఎన్నోలక్షల పెట్టుబడి వృథా అయిపోతుందో లెక్కలుతీస్తే ఈ పరిశ్రమవల్ల దేశానికి నష్టమే ఎక్కువేమోననిపిస్తుంది.

ఎక్సైజ్ పన్ను ఇంత విపరీతంగా ఏ దేశంలోనూ విధించడం జరగలేదని సౌత్ఇండియన్ ఫిల్మ్ఛేంబర్ వారు అంటున్నారు. అంతకుముందు, రీలొక్క ప్రింట్ల మీద ఎక్సైజ్ సుంకం విధిస్తుండేవారట. ఇప్పుడు సినిమాకు అయిన మొత్తంఖర్చు- ప్రింట్లతోసహా- మీద 10 శాతం విధిస్తున్నారని వారు ఆందోళన చెందుతున్నారు- వారు తెలుపు నలుపు చిత్రాలకు సంబంధించిన లెక్కపక్కలిట్లా ఇచ్చారు-

మునుపు తెలుగుచిత్రానికి 30 ప్రింట్ల మీద రు 19,200 లు విధిస్తుండేవారు; ఇప్పుడు రు. 1,15,750 లు విధిస్తున్నారు.

—కొరవ 10వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

బి. శ్రీమన్నారాయణ — ఆత్మకూరు

హీ-మాన్ అంటే?

★ హీ-మాన్ అంటే మగధీరుడు

వై. వి. రమణారెడ్డి — నెల్లూరు

సాధారణంగా శతదినోత్సవ సభలలో ఉత్తమచిత్రాలనే నిర్మిస్తామని నిర్మాతలు ఉత్తమచిత్రాల్లోనే నటిస్తామని హీరోలు ప్రగల్భాలు పల్కుతుంటారు. కానీ ఉత్తమ చిత్రాలు నిర్మించే ప్రయత్నంమాత్రం శూన్యం. దీనికి బాధ్యులెవరు?

★ ఉత్తమ చిత్రాలంటే డబ్బులుబాగా వచ్చిన చిత్రాలేనని మన ప్రముఖహీరోలు శతదినోత్సవాల్లో చెప్తున్నారుకదా! మరి ఉత్తమచిత్రాల్లో వారు నటిస్తున్నట్టే అర్థం!

బి. గోపాలరావు — సౌత్ మోపూరు

విజయవంతం కాలేకపోయిన చిత్రాల్లోనూ కొందరు ప్రతిభావంతులుంటారు. కానీ వారిప్రతిభ గుర్తింపుకు రాకపోవడం అన్యాయంకదా?

★ ప్రతిభకు, సినిమాల్లో అవకాశాలు రావటానికి అసలు సంబంధమేలేదు. ఇప్పుడిప్పుడే పరిస్థితులు మారుతున్నాయి

బి. టి. శ్రీనివాసులురెడ్డి — పెదపుత్తేడు

'చాణక్య-చంద్రగుప్త' పూర్తయిందా? విడుదలెప్పుడు?

★ పూర్తి అయింది. ఆగస్టు 20 వ తేది విడుదల.

టి. వెంకటేశ్వరరావు — బాలిరెడ్డిపాళెం

రచయితలు వర్ణచిత్రాలకు ఒకవిధంగా తెలుపు నలుపు చిత్రాలకు మరొకరకంగా సంభాషణలు రాస్తారా?

★ మాటలు రాయటానికి రంగులకూ సంబంధంలేదు.

బి. యాదగిరిరావు — హైదరాబాదు

అక్కినేని 'అన్నపూర్ణ' బ్యానర్‌లో యద్దనపూడి సులోచనారాణి నవల 'కీర్తి కిరీటాలు' తెరకెక్కిస్తున్నారట. నిజమేనా? తారలెవరు?

★ నిజమేకాని యింకా వివరాలు బయట పడలేదు.

ఒ. చెంచయ్య — నెల్లూరు

దాసరి నారాయణరావు దర్శకత్వం వహించినచిత్రాలు వరసగా దెబ్బతింటున్నాయి ఏమండీ?

★ ఒక్కొక్కరికి ఒక్కొక్కకాలం కలిసి వస్తుంది. ఎంతయినా దాసరికి చిత్రాలు వస్తూనే ఉన్నాయికదా?

ఒ. సి. సి. కనకం — నెల్లూరు

'బంగారుబొమ్మలు' చూస్తుంటే హిందీ చిత్రం 'మెహబూబా' గుర్తుకొస్తుంది. ఏమంటారు?

★ దానికేం అభ్యంతరంలేదు.

ఎ. వెంకటేశ్వర్లు — నెల్లూరు

దాసరి నారాయణరావు కొత్తనటులతో 'స్వర్గం-నరకం'తీసి ఘనవిజయం సాధిం

—కొరవ 10 వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.

'శారద'

9A/2 దొరసామిగ్రామణి వీధి

మద్రాసు 26

చంద్రుడిలో మచ్చల్లాగా ఈ వ్రేలిముద్ర లేమిటి?

తమ ఊరిచెరువుకు పడినగండి పూడ్చడంలో మైనర్ యిరిగేషన్ శాఖ అధికారులు జాప్యం చేస్తున్నారని మంత్రిగారికి మహజరు సమర్పించారు కోటపల్లి గ్రామస్తులు.

అవూరి జనాభా 2 వేలు .. మహజర్లో సంతకాలూ దాదాపు రెండువేలు. నాలుగో అయిదో వ్రేలిముద్రలున్నాయి. మంత్రిగారు ఆశ్చర్యపోయారు.

అనేక గ్రామాల ప్రజలు యిచ్చే మహజర్లలో అన్నీ నిశానీలేవుంటాయి. "నిరక్షరాస్యతా నిర్మూలనపథకంక్రింద వున్నగ్రామాల్లో యీ ఊరువుందా?"

'లేదండి'' అనే సమాధానం వచ్చింది మంత్రిగారికి.

అసలు జరిగిందేమిటంటే అవూరి సర్పంచ్ బి. వి. పాపయ్యారు. అందరినీ అక్షరాస్యులు చేయాలని ఆయన లక్ష్యం.

ఊళ్ళో యువతీ యువకుల నందరినీ పోగుచేసి ఒక్కొక్కరికీ యున్న యిండ్లని నిర్ణయించి అందరికీ రాత్రిపూట చదువు నేర్పించారు.

ప్రజలు స్వయంగా పూనుకుంటే పథకాలు అనే పుట్టుకవస్తాయి అవే అమలు జరుగుతాయి.

చంద్రుడిలో మచ్చలావున్న యీ నాలుగైదు నిశానీలుకూడా వదిపన్నెండు రోజుల్లో సంతకాలుగా మారుతాయని సర్పంచ్ మంత్రిగారికి హామీ యిచ్చారు

సమాచార, పౌరసంబంధశాఖ - హైదరాబాదు 5/77-78

WANTED
NURSE

Required a qualified Nurse for our Seetharama Mica Mine, Kalichedu, Allinclusive salary, Payable at Rs. 175/- per month. Retired persons may also apply.

SEETHARAMA MINING CO.,
Kalichedu 524409
Nellore District

శ్రీ లలితాంబికా జ్యోతిషం

జ్యోతిషం

మీ భవిష్యత్ ఉజ్వల ప్రకాశంతో జీవితం ఆనందమయం కావాలన్నా, వ్యాపారంలో అభివృద్ధి కలగాలన్నా, ఉద్యోగ ప్రాప్తి కలగాలన్నా, ఆరోగ్యం బాగుండాలన్నా, ఇంకా ఏ సమస్యలున్నా మా వద్దకు రండి. మీ సమస్యలకు తగిన పరిష్కారం చూపుతాము. మా జ్యోతిష్యం ముఖ్యంగా వేదమంత్ర శాస్త్రాలు, జాతక పద్ధతులు, హస్తసాముద్రిక శాస్త్రాలు, వాస్తు శాస్త్రాలు, ఇంకా ఇతర శాస్త్రాలపై ఆధారపడి ఉంటుంది. మీ సమస్యలకు తగిన పరిష్కారం చూపుతాము. మీ సమస్యలు ఎంత క్లిష్టంగా ఉన్నా, ఎన్ని సంవత్సరాలుగా బాధిస్తున్నా, ఎన్ని వైద్యాలు చేసినా తగ్గకపోయినా, ఎన్ని ఆపరేషన్లు చేసినా ఫలితం లేకపోయినా, ఎన్ని మందులు వాడినా ఉపయోగం లేకపోయినా, ఎన్ని పూజలు చేసినా ఫలితం కనిపించకపోయినా, ఎన్ని యంత్రాలు ధరించినా ప్రయోజనం లేకపోయినా, ఎన్ని ఉద్యోగాలకు ప్రయత్నించినా ఫలితం లేకపోయినా, ఎన్ని వ్యాపారాలు చేసినా లాభం లేకపోయినా, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయినా, ఎన్ని ప్రేమ వివాహాలు చేసినా ఫలితం లేకపోయినా, ఎన్ని పెళ్ళిళ్ళు చేసినా ఫలితం లేకపోయినా, ఎన్ని సంబంధాలు చూసినా ఫలితం లేకపోయినా, ఎన్ని కోర్టు కేసులు వేసినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆస్తులు అమ్మినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆస్తులు కొన్నా ఫలితం లేకపోయినా, ఎన్ని ఇళ్ళు కట్టినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఇళ్ళు మారినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఊళ్ళు తిరిగినా ఫలితం లేకపోయినా, ఎన్ని దేశాలు తిరిగినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఉద్యోగాలు మారినా ఫలితం లేకపోయినా, ఎన్ని వ్యాపారాలు మార్చినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆలోచనలు చేసినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆందోళనలు చెందినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆవేదనలు చెందినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆవేశాలు చెందినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆక్రోశాలు చెందినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆక్రందనలు చేసినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆత్మహత్యా ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆత్మహత్యలు చేసుకున్నా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆత్మహత్యలు చేసుకోవాలనుకున్నా ఫలితం లేకపోయినా, ఎన్ని ఆత్మహత్యలు చేసుకోవాలనుకోకపోయిన

జిల్లావార్తలు

(5 వేపటి కొరవ)

వవిష్యత్తు నిర్ణయించుకుంటారు. ఆ ఇంటికూడా ఆస్తులమ్మితే అప్పులిచ్చినవారికి కేవలం వుపకారమేచేయవచ్చునని, ఇన్సొల్వెన్సీ నియోగమైనాదానికి ఆదేశి పర్యవేక్షిస్తుందని. ఇవేమీలేకుండా, ఆర్నెల్లలోపుమందికి ఇవ్వవలసినవిధంగా ప్రకటించుకోవడం ప్రజలకు మేలుచేకూర్చుతుందని, లేకపోతే ఆదేశి ప్రయోజనంలేదు.

ఉదయగిరి ఐహామంతులు.

ఇంజనీరు ఉచితజ్ఞత

నూట్లో అత్యధిక మార్కులుతెచ్చిన 10వ తరగతి విద్యార్థిని మనోమకు, 7వ తరగతి విద్యార్థి కి. సుబ్బారావుకు కొరు రూ 58 లు; 9, 8, 6 తరగతుల విద్యార్థులు పి నాసింహం షేక్ కాజీపా, ఆర్ వాణరశ్ లకు తలారూ 16 లు వంతున 2 వేది లిగిన వరకు గుంటి పాశా ప్రైజెస్టు అస్టెంటు ఇంజినీరు శ్రీ వి గిరయ్య, కవతర్లి వెంకటసుబ్బమ్మ జ్ఞాపకార్థం ప్రోత్సాహక బహుమతులుగా వందిపెట్టారు ప్రతి సంవత్సరం 10, 7 తరగతులలో ప్రథములుగా వత్తీర్ణులయ్యే విద్యార్థులను శాశ్వతంగా బహుమతులిచ్చు టకు వెయ్యారూపాయల శాశ్వత నిధి నేర్పాటు చేయుటకు శ్రీ గిరయ్య తన సంపిద్ధతను తెలియజేశారు.

డాక్టర్ రామచంద్రరావు అధ్యక్షతన బహుమతుల ప్రదానసభలో యు పి కృష్ణారావు, మాజీకార్మిక, విద్యాశాఖ సి. ఎస్. మాధవరావుగారలు గిరయ్య ఉదారతను, వైదార్యాన్ని ప్రశంసిస్తూ వుపన్యసించారు. గుంటూరు జిల్లాకు శ్రీ గోపాలరావు, కాపిల్లారు శ్రీ కె వెంకటరావు, బి. పి. ఆర్. ఓ. శ్రీ ఎం. సోమిరెడ్డిగారలుకూడా పాల్గొన్నారు.

ప్రతిసూలకు ఇంపుగారి బహుమతు లిచ్చే దాత దొరికితే, మంచిమార్కులు తెచ్చుకోడానికి విద్యార్థులకు ప్రోత్సాహకరంగా వుంటుందేమో!

గంగవట్నం వీడ్కోలు

ఉద్యోగ విరమణచేసిన హెడ్మాస్టరు శ్రీ కె. వేదగిరి కి తొ ది వుపాధ్యాయులు విద్యార్థులు "విలువైన వస్తువులతో", ఇంకా విలువైన ప్రశంసాపాత్రాలతో వీడ్కోలుసన్మానం జరిపారు. నరసాపురం హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ జి. మోహన్ అధ్యక్షతన జరిగిన సభలో వి. వెంకటేశ్వరరెడ్డి, వి అలివేలమ్మరెడ్డి వేరుగిని వుపాధ్యాయు లిచ్చి తాంబూలాన్ని వెగ్గజేస్తూ మాట్లాడారు. వి. విరభద్రయ్య వందనసమర్పణం చేశారు.

చిన్నచెరుకూరు ఈతచెట్టు

కొంతకాలంక్రితం వరిపోయిన ఈత చెట్టు పైకిలేస్తూ, భూమిపిన పడుతుంటూ వుండటం, ఈ విషయాన్ని జనం విరగబడి చూస్తున్నారని, ఇందులో విజ్ఞానశాస్త్ర రహస్యం ఏదైనా వుందా అని కొ ఆది శేషయ్య అడుగుతున్నాడు.

దాని సంవత్సరాలక్రితం కనుమూరులో ఈతచెట్టు ఇదేవిధంగా లేస్తూ పడుకొంటూ వుండేదట ఐదంతామస్తానయ్య మహిమని ప్రజలు వేలం వెర్రిగాపోయి చూచేవారు. కాని అది మహిమలల్ల జరిగేదనికాదు; వృక్షశాస్త్రరీత్యా చెట్టు ఆవిధంగా లేవడం పడుకోవడం వుండుంటుందట. అయినా ఒక శాస్త్రజ్ఞుడి అడిగి వివరంగా చెప్తాం!

సర్వోదయ మండలి

30వేది శ్రీమతి అల్లాడి అన్నపూర్ణమ్మ అధ్యక్షతన జరిపిన సర్వోదయ లోక్‌సేవ కుల సమావేశంలో జిల్లా మండలికి ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షులు-మనెం శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యక్షులు-అల్లాడి అన్నపూర్ణమ్మ, సెక్రటరీ-మహంకాళి వెంకటరమణయ్య, ట్రెజరరు-నలబోలు బాలకోటిరెడ్డి; సభ్యులు-షేక్ మస్తాన్, చెన్నా రెడ్డి వెంకటరమణారెడ్డి ఎడ్లూరి శివయోగళక్ష్మి, తలవంటి సుబ్బారామరెడ్డి, కాట్రు సుందర రామయ్య, ఆదిమల్లిక, చెక్కా చెన్నకేశవులు.

ధ్యారమ్మ పోటీలు

కావలి ట్రెజరీస్ ధ్యారమ్మ అసోసియేషన్ వారి తృతీయ వార్షికోత్సవ సందర్భంలో గతనెల 29 నుండి 5 రోజులు అఖిల కావ్య ధ్యారమ్మ పోటీలు నిర్వహించబడ్డాయి. మద్రాసు, మదుర, నెల్లూరు, విజ్రుగుంట, కావలి, విజయవాడ, గుంటూరు, హైదరాబాదు నగరాలనుండి దాదాపు 50 డబుల్స్ టీములు, 30 సింగిల్స్ ఇట్లు పోటీలలో పాల్గొన్నారు. శ్రీ జి. దొరయ్య(మద్రాసు) ప్రధాన న్యాయార్థిగా వనిచేశారు. డబుల్స్‌లో విన్నర్సు అయిన శ్రీ ధిల్లి బాబు, వి. లాజర్ గార్డకు రు 400 లు; రన్నర్స్ శ్రీ యస్. అప్పారావు, పరాశర గార్డకు రు 250లు సింగిల్స్‌లో విన్నర్ ధిల్లిబాబుకు రు 800లు రన్నర్ లాజరుకు రు 200లు నగదు బహుమతులివ్వబడ్డాయి.

3 వేది కావలి స్టేట్ బ్యాంకు మేనేజరు శ్రీ కె రామమూర్తి అధ్యక్షతన జరిగిన కృతియ వార్షికోత్సవ సభలో గవర్నమెంటు మెడికల్ ఆఫీసరు శ్రీ యం. పి. ఓబయ్య విజేతలకు బహుమతులు అందజేశారు. సభలో ఆంధ్ర బ్యాంకు రాంపియన్ శ్రీ పి. అప్పారావు, ఆల్ ఇండియా బ్యాంకు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వి బంగారుబాబు (నుడాసు) గార్డకు రు 116లతో కాశ్మీరు శాలువలతో సత్కరింప బడ్డారు. శ్రీ బంగారుబాబు వివిధ రంగాలలో, వివిధరాష్ట్రాలలో బ్యాంకు శాఖలు ఆరంభించడం వీరి వివరాంది, కావలి అసోసియేషన్ వారిని అభినందించారు. కార్యదర్శి వి. పాండురంగయ్య వందన ప్రవేశాలనుండి వచ్చిన క్రీడాకారులకు, ధననమోసుకొనిన దాతలకు కృతజ్ఞతలు వెల్లడించారు. విజేతలనుఅభినందిస్తూ శ్రీ వి. వెంకటేశ్వర్లు, కె. సుందరరామశర్మ, వై. వి. రత్నంగార్డు ప్రసంగించారు.

ఆత్మకూరు అధిక శిస్తులకు వ్యతిరేకత

1 వేది ఆత్మకూరులో జనతాపార్టీవారి రైతుసభ జరిగింది. శ్రీ కోవి రామయ్య చౌదరి అధ్యక్షతన వహించారు. జి. సి కొండయ్య, వెంకాడ పాపిరెడ్డి, వి. చంద్రశేఖరరెడ్డి మాట్లాడారు.

ఈ రైతుల సమావేశం ముఖ్యంగా అధిక శిస్తులకు వ్యతిరేకంగా ఏర్పాటు చేయబడిట్లుంది. ఇటీవల ఆత్మకూరునుంచి కొన్ని పి. డబ్ల్యు. డి. రోడ్డులక్రింద భూములిస్తును పోదాటు; ఎకరాకు రూ 40లు చేశారట. ప్రభుత్వ నిర్వచనం ప్రకారం స్వాదర్డ్ ఎకరాంటే సంవత్సరంలో మొయ్యిది పూసాపాటు నమ్మకమైన నీటిపారుదల సౌకర్యం గల భూమి. ఆత్మకూరు రెవెన్యూవంటి నిధినిధానాలు లేకపోయినా, కనీసం ఐదుపూసాలకూడా రావట. అందువల్ల ఆ రెవెన్యులక్రింద భూములను స్టాండర్డ్ భూములక్రింద నరిగణించడానికి లేదని, ప్రభుత్వ వుత్తరువు వెంటనే వర్తించదని రైతువాదం. హైదరాబాదుమొదలు ఆత్మకూరువరకు ఈ విషయం మొరపెట్టుకున్నారట; మొన్న జరూబాదిలోకూడా విన్నవించుకున్నారు. రైతు ఈవాద నసుగూర్చి ఆలోచించుకుంటే, అధిక శిస్తులు వసూలుచేయకుండానే వుత్తరువులు కొరీకోరట. 1938 లనిగా రైతు సభ ఆ ఇన్యాయాన్ని గర్హిస్తూ తీర్మానించి. ఈ సందర్భంలో కొండయ్య ప్రభృతులు హైకరాదాదాకు రాయబారం పోతున్నారట.

దగదర్తి కాల్వ

దగదర్తి-రావర్తపాడు కాల్వకు దారిపొడవునా రెండువక్కలకు తుప్పాలతో పచ్చనగుండ్లు యింకా పూర్తవలేదని, ఈ కాల్వకు ఇరువైపులతోటలు సీర్ను వదలడంలేదని, నార్లకుకూడా నీళ్లుంగా దారి వర్ష చదలరని, శిస్తులుమాత్రం ఎకరాకు రూ. 40 లు నిలదీసి వసూలుచేస్తున్నారని ఒక రైతు లబోదిబోమంటున్నాడు

పి. డబ్ల్యు. డి; అధికారులు ఇటువైపు తలపెట్టుకుంటారా?

మినగల్లు; టీచరులేడు!

మినగల్లు హైస్కూల్లో ఆరునెలలుగా సెకండరీగ్రేడు ఉపాధ్యాయులులేరట. ఈ సంవత్సరం బట్టుతెంది ఇప్పటికే మూడు వారాలయినా ఇంతదాకా ఆటిగురిలేదు; దీనికారణం మిల్లాలో సెకండరీ గ్రేడ్ కొరతా? లేక జి. వ. స్వాముల నిర్వాహ్యతా?- అని గ్రామస్థులు అనుకుంటున్నారట.

జీవర్గపు కొరతేమిటి స్వామీ?

కలిచేడు బురద

కలిచేడులో త్రాగునీరు సరఫరాచేసే ట్యాంకులు తొమ్మిది ఉన్నాయట. వాటి ద్రయినేజి లేనందువల్ల చీరంతా నీరు బురదతో నిండివుంటూ వుంది ఒక గ్రామస్థుడు వ్రాస్తున్నాడు. ఆ బురదగుంటవల్ల దోమలబాధ విపరీతంగా వుందట. రాత్రిళ్ళు కొత్తవారు ఊళ్ళోకివస్తే బురద నరసుకోలేకపోతున్నారట!

పంచాయితివాళ్ళనడిగితే మాకులేయ దంటారట మైనర్ కాల్వల సంక్షేమంవారిదిగితే మాపనంటారట. ఇక దేవుడేవా దిక్కు? ★

కావలి డి. ము. కోర్టులో

అసం నెం. 846 -ఫ 19776

Kavali Municipal council represented by its commissioner and Special officer

శతగోవరంగాదాసాహిబ నరస్యతి బాకీసుపద్ద గుంటూరు, గుంటూరుల్లా, అనువారికి —ప్రతివా

ప్రతివాదిపైన **Vacant site tax** బాకీంబ్లి దావాచేసినందున నోటీసు నిమిత్తం 20-7-1977 తేదీకి వాయిదావేయ బడియున్నదిగనుక యిందువిషయమై ప్రతివాదికగల అక్షేపణలు ఆరోపణలు 10 గంటలకు కోర్టులో హాజరై తెలియ వలెను. లేనియెడల ప్రతివాది వరోక్షమందు యక్పార్టీగా తీర్మానించబడును.

—వై. వానకిరామయ్య, వాది ఉద్యోగము.

నెల్లూరు సబ్‌జడ్జిగారి కోర్టులో

O. P. No. 38/77

తాకూర్ శేఖరసింగు —పిటిషనరు

(In the Matter of an application of letters of Administration of the estate of the late Sri - Durga singh)

ఇందువల్లన తెలియునది ఏమనగా:

ఈనె జూన పిటిషనరు, మర్యాదింగు చనిపోయినందున ఆతని ఎస్టేటుకు **Letters of admininistration grant** చేయుటకు కొరినందున ఆక్షేపణలు ఆరోపణలు 21-7-77 తేది ఉదయం 10 గంటలకు కోర్టులో హాజరై తెలియ వలసినదిగా తెలుపడమైనది.

—కె. శంకరరెడ్డి, పిటిషనరు ఉద్యోగము.

మాటకచేరి

(5వ పేజీ కొరవ)

వన్నయనగూర్చి ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, తిక్కనపై ఆమంచర్ల శర్మ, ఎర్రన గురించి దాటిలాల సోమయాజులు ఉపన్యసించారు. వారి ఉపన్యాసాలను వివరంగా విశదంగా మాట్లాడించుకోడానికి ఇది తావుకాదు, ఆ అవకాశమూ లేదు. కాని ఇంద్రగంటివారు ఒకమాట అన్నారట-ఆదుర్ర వమర్శకులు ప్రాచీనకవుల కృషిని సరిగ్గా యుంకులకు అందజేయడం లేదు అని ఒక అభాండం వేశారట. ఈ అభియోగానికి అర్థం పర్థం ఉందా? ప్రాచీనకవులపైన, కావ్యాలపైన ఇప్పుడు ఎంతమంది సమగ్ర పరిశోధనలు సాగించడంలేదు? ఇప్పుడు మన యూని వర్సిటీల్లో జరుగుతున్న తెలుగు పీహెచ్. డి పరిశోధనల్లో చాలాభాగం ప్రాచీన సాహిత్యానికి సంబంధించినవేకదా? మరి ఇంద్రగంటివారికి ఆవేదన ఎందుకు?

ఇక తిక్కన జయంతిలో ఆచార్య శర్మగారు వన్నయను రేపియో నాటక రచయిత, తిక్కనను స్టేజి నాటక రచయితనేసి తూనాన్నారు. దివన్న ఎర్ర ననుగూర్చి సోమయాజులుగారి ప్రసంగం ఇటువంటి విసవులు అరువులు లేకుండా సాఫీగా సాగిపోయిందట. వెల్లూరు వర్ధమాన సహాయంవారు ప్రదర్శించిన యాభయ్యేళ్ళ కవిత్రయ జయంతుల ఉపన్యాస సంపుటి 'కవిత్రయ కవితా వైభవంకి'ని అదునాదాలా మెచ్చుకున్నారట.

ఇంతకూ చెప్పొచ్చిందేమంటే- ఎన్నో ఏళ్ళుగా ఒకానొక సంప్రదాయ పద్ధతిలో విసుగుకొని, ఆ వలయంనుండి బయటపడ డానికొత గింబకొంటున్నా ఇంకా పూర్తిగా విడుదల కాలేకున్న వర్ధమాన సమాజాన్ని ఈ ఒంగోలు వర్ధమాన సమితి అనుకరించడం, అనుసరించడం అనవసరం. వర్ధమాన సమితి కొత్త సారస్వతసంస్థ; యువకులు అభ్యుదయ భావుకులు స్థాపించుకున్న సంస్థ. మరి ఎన్నడూ ఈ జయంతులు ఈ తద్దినాలేనా? వర్ధమాన సమితి కూడా ఈ సంప్రదాయ శృంఖలాలను తనకుతానుగా తగిలించుకొని మురిసిపోవాల్నా? ఈ సంస్థ సొంతగొంతుక పంతరించుకొని, ఒక అదునిక సాహిత్య చర్చావేదికగా, అభ్యుదయభావ పీఠంగా రూపొందవద్దుగదా?- అని ఈ కాలమిస్తు సూచన.

* * *

శ్రీశ్రీ అంతటివాడి- నిస్సంకోచంగా మహాకవులలోవరు చెందినవాడి, ఆకాశమంత ఎత్తువున్నవాడి -'ప్రవాసనం'లోకి దిగజార్చవలసిరావడం నిజంగా బాధాకరమే. కని ఇటీవల విజయవాడలో జరిగిన 'విరసం' సర్వసభ్య సమావేశంలో శ్రీశ్రీని భక్తు ప్రవాసనమే-సందేహంలేదు -అక్షరాలా ప్రవాసనమే!

ఎమర్జెన్సీ పుణ్యాకాలంలో తానుచేసిన పొరపాట్లకు- తెలిసితెలిసీ చేసిన ఎన్నో తప్పులకు-విరసం సభ్యుల ఎదుట బేషరతుగా క్షమాపణ చెప్పుకున్నాడు శ్రీశ్రీ. నిజానికి శ్రీశ్రీని చాలాచాలా విషయాలకు ఆయన అభిమానులు శిష్యప్రశిష్యులు భక్తులు ఎప్పుడూ క్షమిస్తూనేవున్నారు. ఇంకాఇంకాకూడా క్షమిస్తారు.

కాని విరసం సమావేశంలో క్షమాపణ తోపాటు ఆయన ఇచ్చిన వివరణ ఆయన్ను నవ్వులపాల్జేసింది. ఎమర్జెన్సీ కాలంలో ఇతర విరసం సభ్యులతోపాటు శ్రీశ్రీ కూడా అరెస్టు కాకపోయినందుకు, జైలుశాధలు తప్పించుకొనగల్గినందుకు సంతోషించాల్సిందేగాని, అందుకు ఆయన తనకుతానుగా కొన్నివరిస్థితులను కల్పించుకొనడం, అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించుకొనడం గమనించినవారికి 'అయ్యో పాపం' అనిపించలేదు; 'ఏడిచి మిహిప్రాక్సీ' అనిపించింది. దానికి ఆయన విరసం సభ్యులముందు యిచ్చిన వివరణ ఏమిటంటే-

ఎమర్జెన్సీకాలంలో దేశాన్ని వామపక్ష నియంతృత్వం వరిపాలిస్తుందని పొరబడి సంబరపడ్డాడట! ఆ సంబరంలో సైనికరంపోయి, మనతనహీనిన ప్రభుత్వాన్ని భజిస్తూ పాటలు గీటలు రాశాడట! అంతటితో గమ్మునుండినా బాగుండేది. ఇరవై సూత్రాలకు మురిసిపోతూ శేడియో కు పాట ఎందుకురాశావయ్యా?- అంటే, డబ్బులకోసం-అని నిస్సిగ్గుగా సమాధానమిచ్చాడు. సినిమాపాటలెట్లా అయితే ప్రభుకుదెరువుకోసం రాస్తున్నానో అట్లానే ఆరేడియోకుకూడా రాశానని చెప్పుకున్నాడు.

సరే, అదీ ఒప్పుకుందాం. మరి ఇందిరమ్మను, వెంగళరావును ఆదేవనిగా ఆకాశానికెత్తేశావే; ఈదేశంలో హిపొక్రసీ శేనివారంటూ ఎవరైనావుంటే ఈ ఇద్దరే నని వాయించావే; ఇదేమిటి?-అని అడిగితే, అదేదో ఎగతాళిగా అన్నానుగాసి, నిజంగా అన్నదికాదని అన్నాడట.

ఈ వివరణ ఎంత హాస్యాస్పదంగా ఉన్నాయో శ్రీశ్రీకి తెలుసు, విరసంకు తెలుసు, ఇతరులకూతెలుసు. అసలు ఒక సాహిత్యసంస్థముందు దాని అధ్యక్షుడే-గురుతుల్యుడే-చేతులుకట్టుకొని నిల్చోవలసిన వరిస్థితి ఏర్పడిందంటే, అది ఇరువక్షాలకూ ఎంబారాసింగ్‌గా ఉండివుండాలి.

ఏమైతేనేం; శ్రీశ్రీని 'విరసం' ఉదారంగా క్షమించింది. ఐతే ఆక్షమతోపాటు శిక్షకూడా విధించింది. ఈదేశ రాష్ట్రపతి పదవికన్నా గొప్పపదవి అని దేన్నయితే శ్రీశ్రీ భావించాడో ఆ 'విరసం' అధ్యక్షత నుంది ఆయన్నుతొలగించేశారు. మంచిపని చేశారు. ఆవని చెయ్యకుండా శ్రీశ్రీబేషరతు క్షమాపణను వేషతుగానే అంగీకరించి వుంటే విరసం విరసం అనిపించుకోదు. ఎంతటివాడు చేసినా తప్పుతప్పేగనుక, అతప్పుకు శిక్ష గా అధ్యక్షపదవినుంది శ్రీశ్రీని తొలగించారు.

ఐతే అంతటితో అధ్యక్షపదవినే లేకుండాచేయడంలోని అంతరార్థమేమిటో అనువట్టడంలేదు శ్రీశ్రీని తొలగించిన తర్వాత, ఆ స్థానాన్ని పూరించగలవారు 'విరసం'కు దొరకలేదని భావించాల్నా? ఏమో!

ఇకపోతే విరసం సర్వసభ్య సమావేశంచేసిన తీర్మానాల్లో-విప్లవ రచయితలను తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోవాలన్నది ముఖ్యమైంది. వైద్యరంగాల్లో పాల్గొన్న వారికే తిరిగి ఉద్యోగాలివ్వగా, చెంబోడ రాజు, శ్యామసుందరరావు, నగ్నముని వగైరా కవులనుమాత్రం ఉద్యోగాల్లో ఎందుకు చేర్చుకోకూడదు?

తర్వాత వున్నతాలపై నిషేధం తొలగించాలన్నారు. వున్నతాలను నిషేధించడం ఏ నాగరక ప్రభుత్వమూ చేసేవనికాదు. 'వంటా' వాటిక, రుచరు, ఇవ్వాళ పిన్నున్నగాని మొన్నటైన వున్నతాలమీద, 'కృజన' సంబంధాలమీద నిషేధాన్ని తొలగించడం బుద్ధిశాలిన ప్రభుత్వం తక్షణం చేయదగిన పని.

★

జనవాణి

(శివపేజీకొరవ)

పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షకు కనీసార్హత చదవను వ్రాయను వచ్చివుండటం. ఐతే ఇప్పుడు గ్రాడ్యుయేట్లుకూడా ఈ పరీక్షకు చదువుతున్నారు.

వైద్యుద్వారా పరీక్ష పాసైనవారు రిజిస్ట్రేషన్ చేసుకొనవలసివుంటుంది. కానీ మన ఆం.ప్ర. ప్రభుత్వం 1974 తర్వాత పాసైనవారికి రిజిస్ట్రేషన్ నిలిపివేసింది. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ నిలిపివేసినా గురుకులాలుమాత్రం యధాలాపంగానే పరీక్షలు నిర్వహిస్తున్నాయి. దీని భావమేమిటో తెలియరాలేదు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే పరీక్షకు గుర్తింపువుంటుంది. రిజిస్ట్రేషన్ మానివేసినతర్వాత పరీక్షలు కూడా నిలిపివెయ్యాలి. కానీ గురుకులాలు సమ్మతించి అడిగితే కోర్టుకు వెళ్ళబోతున్నాము, ప్రభుత్వంతో పోరాడబోతున్నాము అని చెప్పి పరీక్షకిచ్చిన విద్యార్థులనుండి పరీక్షఫీజు రు 120లు వసూలుచేస్తున్నారు.

ఈ అన్యాయాన్ని నివారించేవారులేరు. అమాయక విద్యార్థులు మోసపోతున్నారు. అంతకుముందు పుటినిల్పుకోదగిన చదువు చెడిపోయినా, అనుభవం ఒక్కటే లెక్కలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేసిన ప్రభుత్వం ఇప్పుడు నాలుగేళ్ళ గురుకులాలలో చదువుకొన్న విద్యార్థులకు రిజిస్ట్రేషన్ చెయ్యకుండా చెయ్యడం అన్యాయం. 1974 తర్వాత పరీక్ష పాసైన విద్యార్థులకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని, గురుకులాలను రద్దుచెయ్యాలని కోరుతున్నాము.

నెల్లూరు —ఎమ్. రమేష్‌బాబు

★

స్కూలు కావాలి- బస్సు రావాలి!

నెల్లూరుటౌనులో రామలింగాపురం, రామమూర్తినగర్, హరనాథపురం ప్రాంతాలలో 6 తరగతినుండి 10 తరగతివరకు చదువుకునేపిల్లలు దాదాపు 3వేలకుపైగా ఉంటారు. మగపిల్లకాయలకు దగ్గరలో వి. ఆర్. హైస్కూలు వుంది. కానీ ఆడపిల్లకాయలను హైస్కూలుకు పంపాలంటే కస్తూరిదేవి విద్యాలయం పంపాల్సిందే. ఆడపిల్లలు అందులోనూ పసిపిల్లలు-ప్రతిరోజూ రెండు మైళ్ళు వెళ్ళిరావాలంటే సాధ్యమా? చాలా ఇబ్బందిపడుతున్నారు. దగ్గర్లో వెళ్ళేఅవకాశం అందరికి ఉండదు కదా!

రామలింగాపురంలో మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలువుంది. దాన్ని అప్పర్ ప్రయిమరీస్కూలుగా మార్చినా కొంత మేలు.

వరొక సమస్య- లోగడ 'ఐడియల్ రైతు'లో కూడా వాశారు- ఈమూడుప్రాంతాలకు టౌనుబస్సు సౌకర్యమేలేదు. వి.ఆర్. కాలేజివద్దకు రానిదే టౌనుబస్సు అందుకోలేము. కాబట్టి కొని బస్సులైనా ఈ ప్రాంతాలద్వారా పోయేట్లుచేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా వుంటుంది. అధికారులు ఆలోచించాలి.

నెల్లూరు. —కె. రామకృష్ణయ్య.

★

వానరబాధ

రామలింగాపురంలో కోతుల సంఖ్య రానురానూ పెరిగిపోతూంది. అవి దివ్వల విడిగా విహరిస్తూ ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నాయి; చాలానష్టం కలిగిస్తున్నాయి. రోజంతా జాగ్రత్తగా అప్రమత్తతతో ఉంటూ కావలా కాయవలసివస్తుంది. ఇండ్లలోకిదూరి మనుషులను బెదరగొట్టి బియ్యం పప్పుదినుసులు వగైరాలు నాశనం చేసి, ఏదొరికితే అది ఎత్తుకొని పారిపోతున్నాయి. ఇండ్లముందు, వెనుక ఖాళీస్థలాలలో కూరగాయ మొక్కలు, ఇతర చెట్లు మొక్కలు వేసుకొంటే, వాటిని బ్రతకనివ్వవు. ఈ కోతులతో వేగలేకపోతున్నాము; విసుగు కల్గుతూంది.

ఈ విషయం రామలింగాపురవాసులు 1976 సెప్టెంబరు 10 తేదీ మునిసిపల్ కమీషనరుకు లిఖితపూర్వకంగా తెలియచేసుకొని ఉన్నారు. ఐనా ఇంతదాకా మునిసిపాలిటీవారు ఏ చర్యతీసుకోలేదు. ఇంటిపన్ను ఎక్కువ చేయడంలో చూపేశ్రద్ధ పౌరుల బాధలు తీర్చడంలోలేదు. అధికారులు తలచుకొంటే వారంరోజులలో ఈ కోతుల బెడద తీసిపోగలరు.

అంతేకాదు. రామలింగాపురంలో రోడ్లు కడుదస్థితిలోఉన్నాయి. వర్షాకాలంలోనీళ్ళు నిలిచి రాకపోకలకు చాలా అసౌకర్యం కల్గుతూంది. మునిసిపాలిటీవారు శ్రద్ధ వహించగలరని, ఈ ప్రాంతీయులబాధలు తీర్చగలరని ఆశిస్తున్నాను.

నెల్లూరు —డి. నారాయణయ్యనాయుడు

★

ఆర్.ఎం.ఎస్. అసౌకర్యం

గూడూరు ఆర్. ఎం. ఎస్. పోస్టాఫీసు రైల్వే ప్లాట్‌ఫారంమీద ఉంది. లేట్ ఫీజులు పోస్టు చెయ్యాలంటే ముందు 50 పైసలు పెట్టి ప్లాట్‌ఫారం టికెట్ కొనాలి. లేట్ ఫీ ఏమో 15 పైసలే! అంటే మొత్తం 65 పైసలు ఖర్చుచేయందే లేట్ ఫీ జాబులు ఆర్. ఎం. ఎస్. లో వెయ్యలేము.

ఒక స్టాంపుల కౌంటరు, తపాలాపెట్టె స్టేషనుకు వెలుపలివైపు ఏర్పాటుచేస్తే ఈ అసౌకర్యం తొలగిపోతుంది.

తిరుపతి —ఎ. ఆర్. శాస్త్రి

★

తపాలాశాఖ జాడ్యం

నాకు ప్రతివారం హైదరాబాదు నుంచి 'సినీహెరాల్డ్' అనే సినిమా వారపత్రిక పోస్టుద్వారా రావలసివుంది. కాని కొన్ని వారాలుగా ఆ పత్రిక నాకు చేరలేదు. పత్రికాధిపతులకు తెలియజేయగా, తాము అక్కడ సక్రమంగా పోస్టుచేస్తున్నామని తెలియజేశారు. ఐనా నాకు చేరడంలేదంటే ఇది పోస్టులో మిస్సవుతున్నదనే అనుకోవాలి.

ఒక్కొసారి పత్రిక వారం తర్వాత వస్తుంది. పేజీలు బాగా నలిగిపోయి వుంటాయి. ఇట్లాగే నాకు పోస్టులోవచ్చే మరికొన్ని పత్రికలుకూడా సక్రమంగాచేరడంలేదు.

ఈ ఆటంకరనుగూర్చి ఇప్పటికి రెండుసార్లు నెల్లూరు పోస్టల్ సూపరింటెండెంటుకు ఫిర్యాదుచేశాను. ఐనా ప్రయోజనం శూన్యం. పోస్టలువారే పత్రికలను దొంగలిస్తే ఇక ఎవరాధ్యాతిని మందేనుటి?

—కె. వి. నాగేశ్వరరావు

నార్త్‌రాజుపాళెం

★

భట్రుకాగొల్లు బస్సుసౌకర్యం

కోవూరు తాలూకాలో రాజుపాళెం అల్లూరుబ్రాంచి రోడ్డుకోవున్న భట్రుకాగొల్లు ఒక అధ్వాన్నపు గ్రామం. ఈచెంతయితో మూడు గ్రామాలున్నాయి; 10 వేల జనాభా గల్గిన పరిసర గ్రామాలున్నా ప్రయాణసౌకర్యం బొత్తిగాలేదు.

అంతేకాదు, ఈగ్రామాలకు విద్యాసౌకర్యంలేదు, వైద్యవసతిలేదు; వ్యాపారానుకూలంనంతే, అనలేదు. ఎవరికైనా ప్రాణం మీదికివస్తే హాస్పిటల్‌లేదు సరికదా, హాస్పిటల్‌వున్న వూరికి వెళ్ళాలంటే బస్సూలేదు అట్లా ప్రాణాలు కోల్పోయినవారు చాలామంది!

ఈగ్రామాలు నిరుపేదలు; జాస్తిగా హరిగిరిజనులు, ఇతర బలహీనవర్గాలవారు ఉన్న గ్రామాలు. మిగతా విషయాలటుంచి, ఈగ్రామాలకు ముఖ్యంగా ఏర్పరచవలసింది బస్సుసౌకర్యం ఆర్. టి. సి. వారు నెల్లూరునుండి, కావలినుండి బస్సులువేస్తే ఎంతో మేలుచేసినవారవుతారు. ఈ విషయమై గ్రామస్తులు ఆర్. టి. ఓ. కు అర్జీలు కూడా పెట్టుకొనిఉన్నారు; కానీ యింతదాకా ఏ కదలికలేదు. కాబట్టి కలెక్టరుగారే స్వయంగా ఈ విషయం పరిశీలించి, పేదసాదలు నివసించే ఈగ్రామాలకు సహాయం చెయ్యాలని కోరుతున్నాను.

నెల్లూరు. —పి. వెంకటరత్నం

★

గ్రంథ సమీక్ష

(10 వ పేజి కొరవ)

చూచినప్పుడు దీనిని క్రీడాభిరామమనుటకన్నా సింహపుర విహారాభిరామ మనుట ఉచితతరమే మోయనిపించును.

ఏమైననేమి, మధురమైన విశిష్ట కావ్యమును ఆంధ్ర రసికలోకమున కందించిన శ్రీ వెంకటేశ్వరుడు అభినందింపదగియున్నాడు.

—పోలూరి హనుమజ్జానకిరామశర్మ.

తలపుల తొలకరి

[తిరుమూరు సుధాకరరెడ్డి ప్రజామిత్ర ప్రచురణలు; ప్రతులకు: రచయిత - 16/489 పొగతోట-నెల్లూరు. పేజీలు80+8. వెల 5 రు.]

చిన్నకథకు కాలం చెల్లిపోతూంది. 'నవల'లు రాజ్యం ఏలుతున్నాయి. అందులోనూ సీరియల్ నవలలదే ఆధిపత్యం. ఒకప్పుడు చిన్నకథను వెన్నుదట్టిన వారపత్రికలు ఇప్పుడు సీరియల్ నవలలు గొలుసు నవలలను వరించి తరిస్తున్నాయి.

జీవితంలోంచి కథావస్తువును తీసుకోవటం ఇప్పుడు నక్షత్రంగా జరుగుతూంది. కథకుడు ఏవో ఊహాలోకాలను సుందరస్వప్నాలను చిత్రించి, వాస్తవ జీవితానికి విరుద్ధమైన కృత్రిమ వాతావరణాన్ని సృష్టించి, పాఠకుణ్ణి కాసేపు మత్తులో ముంచి, మగతలో ఉంచి, పలాయనవాదులుగా తయారు చేస్తున్నాడు పారహీనమూ, తరచూ బాధాకరమూ అయిన జీవిత వాస్తవాలను మరపింపచే సాధనాలలో సాహిత్యంకూడా ఒకటయింది సామాజిక స్పందనలేని కథలు ఎన్నైనా చక్కగా ఎక్కువగా చెప్పగలరో వారే గొప్ప రచయిత (త్రు) లుగా చెలామణీ అయిపోతున్నారు.

ఈ దోరణి ఏ మాత్రమూ కనిపించని రచన 'తలపుల తొలకరి'. ఇందులో కొన్ని కథానికలున్నాయి; మరికొన్ని వ్యాసానికలున్నాయి. ఇది కేవలం కథల సంపుటి మాత్రమేకాదని శీర్షికే చెప్తూంది.

సుధాకరరెడ్డి ఆక్సభివృద్ధి; 'యూత్ కాంగ్రెస్' వారపత్రికకు ఉపసంపాదకుడు. ఈపుస్తకం ఆయన్నొక మంచి కథకుడుగా కూడా మనకు పరిచయంచేస్తుంది. కథను సులభంగా సాఫీగా నూటిగా నడిపి, చివర్న ఒక చిన్న మలుపుతో కథకొక గొప్ప ప్రయోజనం కల్పిస్తాడు. దాదాపు ప్రతి కథలోనూ ఈ కొసమెరుపు ఉంటుంది.

ఇందులోని కొన్నికథలు జీవితంలోంచి లేచివచ్చినవి. 'పచ్చటిమెతుకు'లని ఒక చిన్నకథ. చేపలమ్ముకొని జీవించేవాడికి చేపలుకూడాతినే అదృష్టంలేదు. చేపలు అతనికి ఆహారపదార్థంకాదు; ఆహార పదార్థాన్ని కొనియిచ్చే సరుకు. అతనిబ్రతుక్కు పచ్చటిమెతుకులే గతి. పచ్చట్లో కారం కంటే 'ఐతకులో కారం' ఎక్కువ కావడం వల్ల కళ్ళలో నీరు నింపుకుంటాడు.

'పసుపు కుంకుమలు' అనే కథలో వితంతువు ఎవరైతే అశుభం అనే మూఢనమ్మకాన్ని మందలిస్తాడు రచయిత. ఆ అర్థంలేని ఆచారంవెనుక ఎంత విషాదం గూడుకట్టుకొనివుందో చక్కగా చెప్తాడు. 'సూక్ష్మంలో మోక్షం' అనే కథలో హరిజనోద్ధరణపేరట మనపల్లెల్లో నాయకులు ఆడుతున్న నాటకాన్ని చూపుతాడు. తన రాజకీయ ప్రాబల్యం కోసం హరిజనులకు ప్రత్యేకంగా ఒక దేవళ్ళి సృష్టిస్తాడిందులో గ్రామనాయకుడు

బస్సు నాగరికతకు చిహ్నమైతే అది పల్లెకు వచ్చినందుకు సంతోషించాల్సింది పోయి, 'నాగరికత చెడిపోయింది' అనే కథలో విమర్శించబడింది. 'వంట చెయ్యకుండా చూడు', 'చచ్చి తాగి చూడు' వగైరా రచనలు కేవలం కాలక్షేపానికి పనికివస్తాయి. కథల్లో వున్న శిల్పం ఇతర వ్యాసాలలో కానరాదు.

మొత్తం మీద సుధాకరరెడ్డికి కథాశిల్పంలో నైపుణ్యంవుంది. దానికి సమంగా సామాజికావగాహన, జీవిత దృక్పథం ఏర్పడితే ఇంకా మంచి కథలు మనకు అందివ్వగలడు.

—గోపాలకృష్ణ

★

నెలూరు డిస్ట్రిక్టు మునసబుకోర్టులో
E. P. No, 212 of 76
O .S. No. 310 of 74

మట్టిగ మహాలక్ష్మమ్మ —వాది
మనుబోలు కోటేశ్వరమ్మ —ప్రతివాది

ఈ నెంబరున ప్రతివాది తాలూకు దిగువ షెడ్యూలుదాఖలా స్థిరాస్తి పై కోర్టువారియొక్క 1-8-77 తేది ఉదయం 11 గంటలకు కోర్టువద్ద వేలంవేయబడును. పాటదార్లు హాజరై పాటపెట్టుకొనవచ్చును.

-: షెడ్యూలు :-

నెల్లూరు రి. డి. యిలాకా నెల్లూరు సబ్ రి. లో చేరిన నెల్లూరు తాలూకా రాజుపాళెం గ్రామంలో నెం. 58 పట్టా సర్వే నెం. 223 య 5-54 ల్లు మాగాణిభూమిన్ని ఇందులో కట్టబడిన(కాంపౌండ్) క్లమిషన్ యున్నూ వాడికిమ్మత్తు రూ. 10000 లు, అమీనాకిమ్మత్తు రూ. 87000 లు.

—కె. శంకరరెడ్డి,
వాది అడ్వకేటు.

ఫోను: 1896.

దక్షిణ రాష్ట్రాలలో రెడీమేడ్ దుస్తుల తయారీలో పేరు ప్రఖ్యాతులుపొందిన

యూసఫ్ డ్రస్సస్
(మద్రాసు) వారు

తమ రిటైలు షో రూముకు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నారు.

ముచ్చటైన డిజైన్లలో మీ పిల్లలకు కావలసిన బాబా సూట్స్. ఫ్రాక్స్. గౌన్లు. స్త్రైట్ లాగ్ సెట్లు స్త్రీల అలంకారమునకు బ్రాసరీస్. తెలుపు మరియు రంగుల లంగాలు, బనియన్లు, లుంగీలు, డ్రాయర్లు లభించును.

విచ్చేయండి

యూసఫ్ డ్రస్సస్

19, వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు.

మీ ఇంటరకు కావలసిన ఫాన్సీ వస్తువులు అతివలకు ఆకర్షణీయమైన ఆభరణములు మురిపించే నాజూకైన గాజులు అందచందాలు తీర్చిదిద్దే టాయిలెట్ సామాన్లు, హ్యాండ్ బ్యాగ్స్ వివాహాది శుభ కార్యాలకు పెలయు ప్రెజెంటేషన్ ఆర్టికల్సు. సూట్ కేసులు, ప్లాస్టిక్ సామానులు మొదలగునవన్నియు సరసమైన ధరలకు లభించును.

జరీనా ఫ్యాన్సీస్

18, వెంగళరావు బిల్డింగ్స్,
ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఫోను: 1896.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)